



జ్ఞాన యోగం


పద్య

తత్వ లక్ష్యార్ణవము








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్

శ్రీగురుభ్యో నమః

తత్త్వలక్ష్యార్ణవము.

ఇది

శ్రీ ఆయుర్వేద సుధానిధి

పొత్తూరి కృష్ణంరాజయోగి

విరచితము.

మొదటికూర్పు 1500 ప్రతులు.

ఆంధ్ర గ్రంథాలయ ముద్రాక్షరశాల, బెజవాడ.

1921

 [వెల 1-0-0

ఓమ్

శ్రీ గురుభ్యోనమః

తత్త్వలక్ష్యార్ణవము.

ప్రథమోద్దేశము.

శ్రీ రాజయోగసు ♦ శ్రీయుతంబగు మహా
హఠవిద్య సాధించి ♦ యభ్యసించి
యిహలోకమునయోగ ♦ మహిమఁ జూపెడు మహా
మహిమ సంపాదించి ♦ మనఁదలంచి
కష్టతరంబైన ♦ సృష్టిఁ దెల్పెడు మహా
హంసభావముఁ గాంచి ♦ హింసనెంచి
ఘోరమౌ నత్యాశఁ ♦ గోసి వేసెడు మహా
మంత్రముపాసించి ♦ మాయమ్రించి
గీ॥ వివిధసంచార యోగ్యమౌ ♦ విశ్వమెల్లఁ
దిరిగి యానందమున సాధు ♦ చరితమరయు
శిష్యవత్సల వేదాంత ♦ సిద్ధపురుష
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౧

సీ॥ అవధూత చర్యలతో ♦ నవనిపై సద్గురుడా
తిరుగుచుండియుఁ బోల ♦ వరగునందు
గురువాక్య సద్భావ ♦ మరయు కృష్ణంరాజు
తగుశిష్యుఁడని యాత్మఁ ♦ దలఁపు గలిగి
హఠయోగమూలమౌ ♦ హంసభావముఁ జెప్పి
ఘటశుద్ధివిధిఁ దెల్పి ♦ ఘననిదాన
మున్నుజూపి గురుసూటి ♦ గన్ఁజేసి యిట్టి స
త్పరమ మగుజ్ఞానమ్మె ♦ మరవుమంచు
గీ॥ నిర్మలాకార యుక్తమై ♦ నిత్యమైన
సర్వవేదాంత సిద్ధాంత ♦ సారమెల్ల
ధారఁబోసినచారు స ♦ ద్గురు వరేణ్య
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౨
సీ॥ ధరణిలోపలఁ జెన్న ♦ పురిరాజధానిలో
కృష్ణజిల్లాయందు ♦ శ్రేష్ఠమైన
నరసాపురంబను ♦ పరగణాలోఁ దూర్పు
వంక యేనుఁగు వాని ♦ లంకపోల
వరగ్రామమున సదా ♦ వసియింప నర్హమౌ
యోగాశ్రమముగట్టి ♦ బాగుపర్చి
తమ్ములిర్వురితోడ ♦ నమ్మి కృష్ణంరాజు
హఠసాధనముఁజేయు ♦ సటన వెలిసి
గీ॥ వచ్చి పొత్తూరి వంశ పా ♦ వనముఁజేయఁ
దలఁచి వేదాంతబోధ సా ♦ ధన మొసంగి
స్థిరముగాంచిన చారు స ♦ ద్గురువరేణ్య
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౩

సీ॥ వసుధలో సిద్ధార్థి ♦ వత్సరంబున జ్యేష్ఠ
శుద్ధపాడ్యమియుక్త ♦ శుక్రవార
మునకు సమానమై ♦ తనరి పందొమ్మిది
నూర్ల పందొమ్మిదై ♦ నుతివహించు
ఘనహాయనవత్సరం ♦ బున జేయి ముప్పది
యవతేది నిటుయోగ ♦ పవనశక్తి
కానంద భరితాత్ముఁ ♦ డైన కృష్ణంరాజు
సాధులందరు సదా ♦ సన్నుతింప
గీ॥ సర్వవేదాంత సారమౌ ♦ సత్యవాక్య
రత్నముల మిమ్ముఁ బూజించి ♦ రమ్యమైన
సంగతులు జెప్పఁగొనెఁ జాల ♦ సంతసమున
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౪

సీ॥ అవని వాయుజలాంబు ♦ జాకాశ రవిచంద్ర
గురుశుక్రులకు ధర్మ ♦ గుణమొసంగి
యెంచసాధ్యముగాని ♦ వెన్నియోలోకముల్
వరచరాచరములై ♦ పరగు దివ్య
నక్షత్రములుగాగ ♦ నభములో నమరించి
నియమంబుగాఁ ద్రిప్పు ♦ నిత్యుఁడైన
పూజనీయునిఁగాంచ ♦ రాజయోగముదప్ప
పరవిద్యలెవ్వియుఁ ♦ బనికిరావు
గీ॥ గాన వేదాంతశాస్త్రాభి ♦ మానుఁడగుచు
సద్గురునిబోధ గన్గొని ♦ సత్యమడపి
ముదముగాంచిన మనుజుండె ♦ ముక్తుఁడిలను
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౫

సీ॥ అవని రాళ్ళను దైవ ♦ మని చెప్పుదురు కొంద
రదికాదు వృక్షంబు ♦ లని వచింత్రు
ఆదిత్యుడే దైవ ♦ మని చెప్పుదురు కొంద
రదికాదు గాయత్రి ♦ యని వచింత్రు
అగ్నియే భగవంతుఁ ♦ డని చెప్పుదురు కొంద
రదికాదు సాగరం ♦ బని వచింత్రు
అఖిలవిశ్వము దైవ ♦ మని చెప్పుదురుకొంద
రదికాదు మంత్రంబు ♦ లని వచింత్రు
గీ॥ గాని సర్వాత్మకునితావు ♦ గానకిట్టి
యమిత సిద్ధాంతపూర్వప ♦ క్షములుచేసి
నీల్గుచున్నారు మానవుల్ ♦ నిశ్చయముగ
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౬

సీ॥ క్షితియందువర్తించు ♦ ప్రతిజీవికినిఁగల్గు
ముఖ్యమౌ కార్యముల్ ♦ మూఁటినెఱిఁగి
మూఁటికాధారమై ♦ సూటిగా చరియించు
ధాటిగల్గిన వాయు ♦ ధర్మమెఱిఁగి
సాధించుటకు దివ్య ♦ సాధనంబైనట్టి
గురుబోధ మనమున ♦ గుర్తెఱింగి
యనయంబు సద్ధ్యాని ♦ యనుభవంబును గాంచఁ
గష్టముల్ మదినోర్చి ♦ సృష్టిదెలిసి
గీ॥ హఠము సాధించవలెఁగాని ♦ కఠినమైన
మోహపాశంబులోఁ జిక్కి ♦ మోసపోయి
కూలిపోయెదు మనుజుఁడు ♦ వీలుగనునె ?
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౭

సీ॥ తల్లిగర్భము తట్టి ♦ పిల్లవాఁడై పుట్టి
తొల్లి జన్మఁపుగుట్టు ♦ చెల్లుఁబెట్టి
పాడుబుద్ధులుపుట్టి ♦ పాపంబులొడిఁగట్టి
యాఁడువాండ్రను ముట్ట ♦ నాశపుట్టి
సంతోషమునుబట్టి ♦ సంసారమునఁజుట్టి
కాంతపై మదిపెట్టి ♦ కలఁగఁగొట్టి
యశనంబుఁజెడఁగొట్టి ♦ యధికమై కన్పట్టు
విషయంబులనుబట్టి ♦ మసలుసట్టి
గీ॥ మానవుని కెట్టు గురుబోధ ♦ లోని గుట్టుఁ
బూనమతిఁబుట్టు మాయతో ♦ హీనపెట్టి
తనువుఁజెడఁగొట్టి చచ్చెడు ♦ పనికిఁగాని
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౮

సీ॥ జ్ఞానమెంచని బుద్ధి ♦ హీనుఁడీ యవనిపైఁ
బుట్టెనేమంతటఁ ♦ గిట్టెనేమి?
కాలమెంచని పాప ♦ కర్ముఁడీ యవనిపైఁ
బెరిగనే మంతట ♦ విరిఁగనేమి?
న్యాయమెంచని పశు ♦ ప్రాయుఁడీ యవనిపై
నడిచె నేమంతట ♦ మడిసెనేమి?
శాంతమెంచని దుఃఖ ♦ వంతుఁడీ యవనిపై
నుండెనేమంతట ♦ మండెనేమి?
గీ॥ గురుని యోగంబుపైఁ జాల ♦ గుర్తు నిలిపి
కష్టములకోర్చి ఘటశుద్ధి ♦ కెష్టమొంది
ముక్తిఁగాంచిన మనుజుండె ♦ ముఖ్యుఁడవని
రాజయోగీంద్ర! లక్ష్మినా♦రాయణార్య! ౯

సీ॥ ధరణిపై మనుజుల ♦ మరణంబు తప్పునా?
ధన ధాన్యరాశుల ♦ ఘనతవలన
పుడమిపై మనుజుల ♦ కెడబాటు తప్పునా?
సతిసుతాదిక బంధ ♦ సమితివలన
క్షితిపైని మనుజుల ♦ కలి బాధ తప్పునా?
వివిధ కర్మాభ్యాస ♦ విద్యవలన
అవనిపై మనుజుల ♦ కంతంబు తప్పునా?
యుక్తిచేఁ దిను మెప్పు ♦ భుక్తివలన
గీ॥ బాధఁ దాంచుచు సద్గురు ♦ బోధవినక
మాయ పను తెల్లఁజేయుచుఁ ♦ గాయశుద్ధిఁ
జేయఁజాలక మానవుల్ ♦ చెడుదు రకట
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౧౦

సీ॥ వేదవేదాంగముల్ ♦ బోధగాంచినఁ గాని
దేహసంరక్షణ ♦ దెలియ కేడ్చి
షట్ఛాస్త్రములు నేర్చి ♦ సంతసించినఁ గాని
దేహసంరక్షణ ♦ దెలియఁ కేడ్చి
ఆంగ్లేయ సద్విద్య ♦ నభ్యసించినఁ గాని
దేహసంరక్షణ ♦ దెలియ కేడ్చి
మతములన్నిటిగుట్టు ♦ వెతకి యుంచినఁ గాని
దేహసంరక్షణ ♦ దెలియ కేడ్చి
గీ॥ నరులు మాయావినోద సం ♦ చారులగుచు
కఠినతరమైన సంసార ♦ కష్టములకు
దాసులై పోవుచుందు రీ ♦ ధరణియందు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౧౧

సీ॥ కని పెంచి కాపాడి ♦ కనికొంటు మనఁజూచు
తల్లిదండ్రులు సదా ♦ తల్లడిలుచు
నొక్క రీతిగఁ బుట్టి ♦ చిక్కులన్నియుఁజూచు
నన్నదమ్ములు సదా ♦ ఖిన్నులగుచు
సంసారమునఁ జొచ్చి ♦ కోరికలన్నియుఁ జూచు
నాలుబిడ్డలు సదా ♦ యుదరిపడుచు
మాయాస్వరూపముల ♦ మట్టిఁ జేరుటఁజూచు
లోకులెల్లరు సదా ♦ కేకలిడుచు
గీ॥ నాత్మరూపంబు గుర్తించి ♦ యచలుఁడైన
పరమ సుజ్ఞానిఁగని చాల ♦ విరసులగుచు
పరిహసింతురు దుర్మార్గ ♦ పరులుగాన
రాజయోగీంద్ర! లక్ష్మణ ♦ రాయనార్య! ౧౨
సీ॥ కాయంబు శోధించి ♦ వాయుధారణఁ జేయు
మర్మమెంచని వెర్రి ♦ మనుజులెల్ల
పంచభూతోత్పత్తి ♦ ఫలితమౌ తనురాజ్య
సారమెంచని దురా ♦ చారులెల్ల
తథ్యమొప్పగ మహా ♦ తత్త్వభావముఁ గాంచు
ధర్మమెంచని పాప ♦ కర్ములెల్ల
సహజవర్తనఁ జూచి ♦ సంతోషమనుసృష్టి
మోహాలమెంచని శుద్ధ ♦ మూర్ఖులెల్ల
గీ॥ మాయఁగనలేక షట్ఛత్రు ♦ మహిమవలన
ద్రోహమునఁ జొచ్చి ♦ సిగ్గిచచ్చి
పూజ్యులై పోవుచుందు రీ ♦ పృథ్వియందు
రాజయోగీంద్ర! లక్ష్మణ ♦ రాయనార్య! ౧౩

సీ॥ ఆచారసంకటం ♦ బడఁచనేరక మహా
పరలోకసుజ్ఞాన ♦ మెరుఁగుటెట్లు?
మానవ జీవసా ♦ ధనమెరుంగక మహా
సన్యాసయోగంబు ♦ సలుపుటెట్లు?
మోసయుక్తంబైన ♦ యాశద్రుంచక మహా
మాయకర్మలువీడి ♦ మనలుటెట్లు?
బోఁటికూఁటమి దాటు ♦ సూఁటిఁగానక మహా
మురికిదేహము శుద్ధి ♦ పరుచుటెట్లు?
గీ॥ మనసు సరిజేయఁజాలని ♦ మనుజులవని
సంస్కృతాంధ్రాది విద్యలు చదువఁగాని
బిందుతత్త్వానుభవసిద్ధిఁ ♦ జెందుటెట్లు?
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౧౪

సీ॥ మలమత్రయముగ లో ♦ పలఁజేరి యుండఁగా
శుభ్రపర్చని దేహ ♦ శుద్ధియేల?
కామవికారముల్ ♦ కఁడ్లయందుండఁగా
ద్రుంచనేరని మనో ♦ దృష్టియేల?
ఆశ ముందుగనిల్చి ♦ యాటాడుచుండఁగాఁ
గోసివేయని మాయ ♦ వేషమేల?
మృత్యుయంత్రము పాయు ♦ మూలమందుండఁగా
పట్టనేరని యోగ ♦ ఫలితమేల?
గీ॥ తుచ్ఛమగు మాయకర్మలం ♦ దిచ్ఛబూని
చేయుచును మానవులు సదా ♦ చెప్పుకొనుచు
చెరుపుచున్నారు యోగముల్ ♦ జరుగనీక
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౧౫

సీ॥ పరమార్థమెఱింగించు ♦ గురుభావమును గాంచు
తెరువుఁజూడని మాయ ♦ తెలివదేల?
హఠసాధనముఁజేసి ♦ ఘటశుద్ధిఁగావించి
సిద్ధిఁబొందని మాయ ♦ శీలమేల?
పంచభూతము లాది ♦ నుంచి వర్తనసల్పు
విధమెరుంగని మాయ ♦ విద్యలేల?
కర్మసూత్రమువల్లఁ ♦ గాలచక్రముఁబోవు
ఘాటిగాంచని మాయ ♦ మాటలేల?
గీ॥ వెర్రులై వేదశాస్త్రముల్ ♦ వెదకి కంఠ
పాఠములుజేసి భావముల్ ♦ పాడుపరిచి
మనుజు లాత్మానుభవదృష్టి ♦ మరచిరకట!
రాజయోగీంద్ర! లక్ష్మీనా ♦ రాయణార్య! ౧౬

సీ॥ కడుపులోపల మహా ♦ కల్మషంబుండిన
కపటాత్మునకు నిత్య ♦ కర్మలేల?
శత్రులార్వురఁ జేయు ♦ శాసనంబునఁ జేరు
నట్టివానికి శాస్త్ర ♦ కట్టులేల?
ఘనదుర్గుణములతోఁ ♦ గాసిల్లు చుండిన
ఖేదాత్మునకు యోగ ♦ బోధలేల?
సంసారదోషంబు ♦ సంభవంబైనట్టి
కష్టజీవికి సత్య ♦ నిష్ఠలేల?
గీ॥ నంచు మదినెంచి పుణ్యులీ ♦ యంశములకుఁ
దగిలి తగులక వర్తించి ♦ ధరణియందు
దుఃఖమును వీడుదురు యోగ ♦ దృష్టివలన
రాజయోగీంద్ర! లక్ష్మీనా ♦ రాయణార్య! ౧౭

సీ॥ రోగముల్ గనలేని ♦ యోగసాధన లేల?
చెప్పఁగూడనిసిద్ధి ♦ చేటుగాని
సృష్టిఁ గాంచఁగ లేని ♦ కష్టవర్తన లేల?
మటుమాయగాఁబోవు ♦ నటనగాని
సంసారమెఱుఁగని ♦ సన్న్యాసమది యేల?
బహుకష్టమగు ముక్తి ♦ బ్రతుకుగాని
భుక్తిగానని మహా ♦ భక్తిమార్గం బేల?
పనికిమాలిన హీన ♦ పదవిగాని
గీ॥ మేలు గనకట్టి భ్రాంతిలోఁ ♦ గూలిపోయి
ఏలు పరిశుద్ధ జ్ఞానంబుఁ ♦ గాలవేసి
తిరుగుచుందురు పాడుమానవుల్ ♦ స్థిరము లేక
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౧౮

సీ॥ మదియందుఁ గల శత్రు ♦ వధఁ జేయఁ జాలక
వేషముల్ వేయు స ♦ న్న్యాసమేల?
రాగయుక్తం బైన ♦ భోగంబులను గోరి
రోగముల్ గనురాజ ♦ యోగమేల?
భుక్తికై దుఃఖించి ♦ యుక్తి మెంచక ద్రోహ
చింతలోఁ గూలు వే ♦ దాంతమేల?
సారహీనం బైన ♦ సంసారమునఁ జేరి
మానలేకేడ్చు సు ♦ జ్ఞానమేల?
గీ॥ తను వెఱుంగని వేదాంత ♦ మును గణించి
తిక్క తలకెక్కి గుండ్రించి ♦ కష్టనట్టి
నరులకేలాగు ఋజుమార్గ ♦ మెఱుక పడును
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౧౯

సీ॥ పొట్టకై సర్వదా ♦ రట్టుఁ బొందుచు మహా
వేద విద్యలునేర్చి ♦ వెలయ నేల?
వరపదార్థములెల్ల ♦ వండి మ్రింగుచు మాయ
ధనధాన్యములఁగూర్చి ♦ దాచ నేల?
పతిసుతాదులవల్ల ♦ వెతలు బొందుచు సదా
క్షితియందు మతిలేక ♦ బ్రతుక నేల?
యాశలోఁబడిపోయి ♦ గాసిఁ జెందుచు దివ్య
నరజన్మ ఫలితంబుఁ ♦ జెరుప నేల?
గీ॥ సచ్చిదానంద బ్రహ్మంబు ♦ నిత్యమగుటఁ
దెలిసి పరికించి మానవుల్ ♦ మెలఁగఁ దగిన
కాల సత్యస్వరూపంబుఁ ♦ గాంచెనేని
రాజయోగీంద్ర! లక్ష్మీనా ♦ రాయణార్య! ౨౦

సీ॥ వేదశాస్త్రాదుల ♦ వాదమంతయుఁగూడి
హంసమార్గంబు నం ♦ దణఁగిపోవు
ధనధాన్యరాసుల ♦ ఘనత సర్వంబును
సతికోర్కెలోఁజొచ్చి ♦ సమసిపోవు
జప తపంబులఁగల్గు ♦ నుపయోగ మంతయు
నతిమోహదృష్టియం ♦ దతికిపోవు
కర్మభ్రాంతిని జేయు ♦ ధర్మంబులన్నియుఁ
దిరిగి జన్మంబులో ♦ మరిగిపోవు
గీ॥ నన్నికార్యంబు లీరీతి ♦ నంతమగును
గాన ముక్తికి మార్గంబుఁ ♦ గాంచుటకును
హఠము సాధింపవలెఁ జిత్త ♦ కఠినమూని
రాజయోగీంద్ర! లక్ష్మీనా ♦ రాయణార్య! ౨౧

సీ॥ ధౌతిఁ జేయఁగ శ్లేష్మ ♦ భీతిఁ బోవును వస్తి
కౌలికర్మలవల్ల ♦ మాలినములుడుగు
నేతి త్రాటకములఁ ♦ జేత మాలిన్యను కండ్లు
పరిశుద్ధిఁ గాంచు క ♦ పాలభాతి
వలన భూరిమధ్యంబు ♦ బలము శుభ్రముఁ గాంచు
షట్కర్మ లివిసల్పి ♦ సంతసమున
నుపభక్తిఁ రచించుట ♦ కొప్పు కెల్లప్పుడు
వాయుసాధనమును ♦ జేయుచుండి
గీ॥ పీనుఁగులతిండి మొదలంట ♦ మాని సక్య
మాని కుంభకవిధులను ♦ బూనవలయుఁ
గాని మాటల హఠసిద్ధి ♦ గలుగఁబోదు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయశార్య! ౨౨
సీ॥ సోహ మెప్పుడో వీడి ♦ దేహాయంత్రముతోడ
మాయమై చనిపోవు ♦ న్యాయమరసి
పలురీతులగు స్నాన ♦ ములు జేయుచును సదా
ఫలకందమూలముల్ ♦ గలిగి వెలయు
సృష్టిలో నరజాతి ♦ కిష్టమా రుచులెల్లఁ
గనిపెట్టితిని ప్రాయి ♦ కముగ వాయు
వునుబట్టి కుంభకం ♦ బొనరించి ఘుటశోధ
నముఁ జేయవలెఁగాని ♦ యనితమైన
గీ॥ భుక్తిఁ గోరుచు స్థిరమైన ♦ బుద్ధిలేక
కల్లలరచుచు నెల్లయెం ♦ గిళ్ళుఁ దినుచుఁ
దిరుగు నరులకు హఠయోగ ♦ మెరుకపడునె?
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయశార్య! ౨౩

సీ॥ ఘనయోగినని సదా ♦ గంజాయి వాడెడు
మనుజుఁడీ హఠయోగ ♦ మహిమఁ గనునె?
సృష్టిస్వభావమా ♦ నష్టమొంచేను మూఢ
మనుజుఁడీ హఠయోగ ♦ మహిమఁ గనునె?
హింసఁజేయుచు సదా ♦ సంసారమునఁ దేలు
మనుజుఁడీ హఠయోగ ♦ మహిమఁ గనునె?
పులుసువ్వకారముల్ ♦ గలిపి భక్షణఁజేయు
మనుజుఁడీ హఠయోగ ♦ మహిమఁ గనునె?
గీ॥ దేహమునఁబుట్టు నాత్మసం ♦ దేహరట్టుఁ
దీరఁజేసెడు వాయుసం ♦ చారశక్తి
మరిగి సాధించు సద్గురుఁ ♦ జేరుఁడుఁగాని
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౨౮

సీ॥ మాటలే వేదాంత ♦ నూటియుంచేను సదా
మతబోధఁ గావించు ♦ చతురులైన
తత్త్వముల్ వేదాంత ♦ ధర్మమంచును సదా
యతి గానమొనరించు ♦ నధికులైన
పద్యముల్ వేదాంత ♦ విద్యయంచును సదా
చదివి యర్థముఁజేయు ♦ సరసులైన
శ్లోకముల్ వేదాంత ♦ శోధయుంచును సదా
శ్రద్ధతోఁజూచు ప్ర ♦ సిద్ధులైన
గీ॥ ధరణిలోపల నెట్టిన ♦ త్పురుషులైన
హఠము సాధించి గుర్తించి ♦ హంస తత్త్వ
సిద్ధిఁ గనకున్న దోషముల్ ♦ దిద్దుటెట్లు?
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౨౯

సీ॥ బ్రతికినన్నాళ్ళు సం ♦ బంధ సౌఖ్యముఁగోరి
యేడ్చి యంతయు వీడు ♦ టెరిఁగియుండి
సతి సుతాదులఁబెంచి ♦ సంతోషపడి నేలఁ
గూలిపోయెడు విద్యఁ ♦ గూర్చుచుండి
యాశదీరక పనుల్ ♦ చేసి యార్జించు స
ర్వాదాయునాశనం ♦ బరయుచుండి
పులుసుప్పుకారముల్ ♦ గలిపి మ్రింగుచు సదా
పలురోగములకు లోఁ ♦ బడుచునుండి
గీ॥ సృష్టిఁజూచుచు నిరత మి ♦ కష్టములను
దెలిసి తెలియక వెతఁగాంచి ♦ మెలఁగునట్టి
మానవుల కెట్లు గురుబోధ ♦ మదికిఁదట్టు ?
రాజయోగీంద్ర! లక్ష్మినా♦రాయణార్య! ౨౮

సీ॥ గాయత్రియనునది ♦ గానమంత్రముగాదు
తత్త్వభావముఁగాంచు ♦ తలఁపుగాని
యాగముల్ జేయుట ♦ భోగంబులకుఁగాదు
నీతి ప్రబోధించు ♦ నిష్ఠగాని
హఠయోగమనునది ♦ మఠముఁజేరుటగాదు
ఘటశుద్ధిఁగావించు ♦ నటనగాని
సన్యాసమనునది ♦ సతిని వీడుటగాదు
యత్న్యాశ ఖండించు ♦ నాజ్ఞగాని
గీ॥ యాదిదెలియక మూఢు లీ ♦ యవనియందు
మాయకొడిఁగట్టి గురువులై ♦ మానవులకు
బోధఁజేతురు పరమాత్మ ♦ శోధలేక
రాజయోగీంద్ర! లక్ష్మినా♦రాయణార్య! ౨౯

సీ॥ గాయత్రిభావ మా ♦ దాయ పట్టినఁ జాలు
పంచభూతములు సి ♦ ద్ధించినట్లె!
హంసభావముఁ జూచి ♦ హింస మానినఁజాలు
సర్వ ధర్మంబులు ♦ సలిపినట్లె!
నిత్యమాలోచించి ♦ సత్యమూనినఁ జాలు
నాముష్మిక సుఖంబు ♦ లబ్బినట్లె!
సాత్త్వికాహారియై ♦సంచరించినఁ జాలు
స్థిరమైన గురుసూటి ♦ దొరకినట్లె!
గీ॥ తెలిసి తెలియని మనుజులీ ♦ కలియుగమున
వందలును వేలు లక్షలు ♦ వరుసఁదప్పి
పలువిధంబులఁ గష్టముల్ ♦ పడుదు రకట!
రాజయోగీంద్ర! లక్ష్మినా♦రాయణార్య! ౨౮
సీ॥ ఉపనిషద్వాక్యార్థ ♦ మూహించుటేగాని
మాయకార్యంబులు ♦ మానలేక
యుపవాసములకోర్చి ♦ తపియించుటేగాని
కల్మషాదుల పొట్టఁ ♦ గడుగలేక
ధర్మమార్గము సదా ♦ తలపెట్టుటేగాని
మనసులో మర్మంబు ♦ లణఁచలేక
యతిభుక్తికై మహా ♦ వెతజెందుటేగాని
యాహారనిర్ణయం ♦ బరయలేక
గీ॥ మాయవేషంబులను వేసి ♦ మమతఁగాంచి
సర్వమాశించి తుదకేమి ♦ నిర్వహించి
పట్టుకొని పోదు రిటువంటి ♦ పామరులు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౨౯

సీ॥ సన్యాసమునకంటె ♦ సౌఖ్యంబు లేదంచు
ముష్టికై పనిఁబూను ♦ మూర్ఖులెల్ల
శివమతంబునకంటె ♦ స్థిరమేమి లేదంచు
దరిఁగానలేని చా ♦ దస్తులెల్ల
వైష్ణవంబునకంటె ♦ వరభక్తి లేదంచు
హీనులై చరియించు ♦ దీనులెల్ల
శాక్తేయమునకంటె ♦ శరణంబు లేదంచు
గల్లుమాంసమువాడు ♦ కఠినులెల్ల
గీ॥ జ్ఞానమార్గంబు చెడి భక్తి ♦ హీనులగుచు
మూలమెంచక యాశలోఁ ♦ మూలిపోయి
కష్టపడి చచ్చుటేగాని ♦ కనరుముక్తి
రాజయోగీంద్ర! లక్ష్మనా ♦ రాయణార్య! ౩౦

సీ॥ కాంతసౌఖ్యముఁగోరి ♦ కామమ్మాపఁగఁ లేక
కలసినంతనె చింతఁ ♦ గలుగుచుండెఁ
గలిగినంతనె దేహ ♦ బలమెల్లఁ జెడిపోయి
ఘటికష్టములువచ్చి ♦ యంటుచుండె
అంటినవెంటనే ♦ యాదాయమును జేయ
మానసంబున వాంఛ ♦ మసలుచుండె
మసలినంతనె సర్వ ♦ విషవస్తువులుగూడ
ఘనపదార్థములుగాఁ ♦ దనరుచుండెఁ
గీ॥ దనరుచుండు పదార్థముల్ ♦ దినదినంబు
భోగమంచును భుజియించి ♦ బొజ్జపెంచి
కూలుచున్నారు మానవుల్ ♦ ముక్తిఁదప్పి
రాజయోగీంద్ర! లక్ష్మనా ♦ రాయణార్య! ౩౧

సీ॥ అలిసేవకుఁబూట ♦ కూలిఁజేసెడు నీచుఁ
డిహలోకమున సుఖ ♦ మహిమఁగనునె?
మాయబుద్ధులుగల్గి ♦ మాటలాడెడు దుష్టుఁ
డవనిపై దివ్యాను ♦ భవముఁ గనునె?
పలువిధంబుల నష్ట ♦ ములనెన్నుకొను మూఢుఁ
డిలయందు సంపూర్ణ ♦ ఫలముఁగనునె
సూటిఁగానక పొట్ట ♦ కూటికేడ్చెడు దీనుఁ
దుర్విపై స్థిరమైన ♦ యుక్తిఁగనునె
గీ॥ పెక్కుసంగతులను సేర్చ ♦ టక్కుఁజూప
కెరిఁగి యుండిన వారికైన ♦ జతపువట్టి
పురుషవశ్యుండె యోగసం ♦ పూర్ణుఁడవని
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! 32
సీ॥ సంసారమును వీడి ♦ సన్యసింపఁగఁ గోరు
మనుజుఁ డొక్కొక వేళ ♦ మాయఁదెలిసి
రోగబాధలు చూచి ♦ యోగసౌఖ్యముఁ గోరు
మనుజుఁ డొక్కొక వేళ ♦ మాయఁదెలిసి
వివిధకర్మలవల్ల ♦ విసిగి పుణ్యముఁగోరు
మనుజుఁ డొక్కొక వేళ ♦ మాయఁదెలిసి
యెందుకీ తనువంచు ♦ నెంచి ముక్తినిఁగోరు
మనుజుఁ డొక్కొక వేళ ♦ మాయఁదెలిసి
గీ॥ నిలుపఁజాలక దుర్బుద్ధి ♦ నిలువఁజేసి
పుట్టు సుజ్ఞాన మొకచోటఁ ♦ గట్టిపెట్టి
మాయమైపోవు సంసార ♦ మగ్నుఁడగుచు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! 33

సీ॥ సంసారమునఁ జేరి ♦ చావఁజూతురుగాని
లక్ష్యముంచరు మహా ♦ లాభమునకు
పిచ్చిబట్టిన రీతి ♦ కుక్షి కేద్తురుగాని
లక్ష్యముంచరు మహా ♦ లాభమునకు
పలుదుఃఖముల కోర్చి ♦ కులుకుచుందురుగాని
లక్ష్యముంచరు మహా ♦ లాభమునకు
తెగఁదిని మత్తెక్కి ♦ పొగరుఁ గాంతురుగాని
లక్ష్యముంచరు మహా ♦ లాభమునకు
గీ॥ నిట్టిపలుగాకి మనుజు లీ ♦ సృష్టియందు
హీనకర్మలు గుర్తించి ♦ మానలేక
చెరుపుచున్నారు యోగముల్ ♦ జరుగనీక
రాజయోగీంద్ర! లక్ష్మణా! ♦ రాయణార్య! 3౮

సీ॥ మంత్రశాస్త్రమునందు ♦ మహిమఁ జూచితినంచుఁ
జెప్పి తప్పుడుపనుల్ ♦ చేయుచుండి
శిలరూపమున దైవ ♦ బలముఁజూచితినంచుఁ
జెప్పి తప్పుడుపనుల్ ♦ చేయుచుండి
మతములన్నిఁటియందు ♦ మసలిచూచితినంచుఁ
జెప్పి తప్పుడుపనుల్ ♦ చేయుచుండి
యోగీశ్వరులచెంత ♦ కేగి వచ్చితినంచుఁ
జెప్పి తప్పుడుపనుల్ ♦ చేయుచుండి
గీ॥ మానసంబున మితిలేని ♦ మలినముండి
పైకి ఘనవేషధారులై ♦ బరగుచుండి
కూలుచున్నారు దుర్జనుల్ ♦ గుర్తులెండి
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! 3౯

సీ॥ ధరణిలోపలఁ బెక్కు ♦ లెఱిఁగి చూచితినంచుఁ
జెప్పుచుండియు దారిఁ ♦ దప్పితిరిగి
వేదశాస్త్రములెల్ల ♦ వెదకి కాంచితినంచుఁ
జెప్పుచుండియు మాయఁ ♦ గప్పితిరిగి
మానవాచరణంబు ♦ మది నెఱుంగుదునంచుఁ
జెప్పుచుండియు నోరు ♦ విప్పితిరిగి
శూరత్వమున భూమిఁ ♦ జుట్టఁబెట్టెదనంచుఁ
జెప్పుచుండియు భార్య ♦ కొప్పితిరిగి
గీ॥ చెప్పుటేగాని చేతలు ♦ చేతగాక
యఖిలమాయలకొడిఁగట్టి ♦ యంతమొందు
మానవుల కెట్లు వైరాగ్య ♦ మహిమ దెలియు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! 31

సీ॥ తత్త్వభావముఁ గాంచి ♦ తను నెఱిఁగినవాఁడు
సంసారచింతతోఁ ♦ జావనేల?
మనసులో దుశ్చింత ♦ లను వధించినవాఁడు
తప్పుపదార్థముల్ ♦ దలఁపనేల?
కడుపులోపలి కుళ్ళు ♦ గడుగ నేర్చినవాఁడు
ఒడలికై దుఃఖముల్ ♦ గుడువనేల?
ఆధారమున వాయు ♦ శోధఁ జేసినవాఁడు
రోగంబులకుఁ జాటు ♦ దాగనేల?
గీ॥ రాజయోగానుభవ దివ్య ♦ తేజమెఱిఁగి
సద్గురుధ్యానముద్రచే ♦ సత్యమైన
జాటఁబట్టిన వానికి ♦ బాధలేల
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! 32

సీ॥ తనువులోపలనెల్లఁ ♦ దప్పులార్జవఁ జేసి
యొడల్లఁజే రిపులు ♦ గుడవనేల?
మనసులోపలనెల్ల ♦ గుణములార్జవఁ జేసి
మాయాద్వేషములచే ♦ మసలనేల?
దశవాయువులనెల్ల ♦ విషములార్జనఁ జేసి
స్థిరముఁ గానక సదా ♦ తిరుగనేల?
యింద్రియంబులనెల్ల ♦ నిచ్ఛలార్జనఁ జేసి
సన్న్యాసమునఁ జేరి ♦ చావనేల?
గీ॥ విహితగురుమూర్తి కరుణచే ♦ విశ్వమెఱిఁగి
గతివిచారించి వర్తించు ♦ యతికి సర్వ
సంగతులు దేహమునఁజూడ ♦ జక్కఁబడవె?
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౩౮
సీ॥ అర్థమేమియులేని ♦ మొద్దుమాటలు కొన్ని
యోగలక్ష్యములంచు ♦ వాగివాగి
తెలివిమాలినవచ్చి ♦ పలుఁగుమాటలుకొన్ని
తత్త్వభావములంచుఁ ♦ దలఁచి తలఁచి
మాతృభాషను గల్లు ♦ మాయమాటలుకొన్ని
బ్రహ్మవిద్యయటంచు ♦ భ్రమసి భ్రమసి
బీజంబులనిచెప్పు ♦ పిచ్చిమాటలు కొన్ని
కుడుమంత్రములనుకొంచు ♦ ముదిసి ముదిసి
గీ॥ పరము సాధించు సుజ్ఞాన ♦ మొదుక లేక
మాఁటిచే బాధపడి పొట్ట ♦ కూఁటికేడ్చి
మాయమై పోవుచుందు రీ ♦ మనుజులకట!
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౩౯

సీ॥ పొగచుట్టఁ గాల్చుట ♦ పొడుమును బీల్చుట
పగలునిద్రించుట ♦ తెగులుబడుట
గంజాయిఁ ద్రావుట ♦ లంజలఁ గోరుట
సారాయి కల్లు త్రాగ ♦ సములఁ గొనుట
తెగమెక్కుటకు సుఖం ♦ బగు షిండివంటల్కుఁ
బుఱుపువ్వుకారంబు ♦ లెలమిఁ దినుట
యనెడు దుర్గుణపుంజ ♦ మధికార మొనరింప
మనసు సేవకవృత్తి ♦ మరిఁగి తిరుగు
గీ॥ నట్టివానికి యోగముల్ ♦ పట్టుపడునె?
యాపనాదిగ ముద్రిల ♦ నభ్యసించి
సన్యసించిన శాస్త్రముల్ ♦ చదివి వినిన
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౭౦

సీ॥ ఆదికాలమునుండి ♦ యధ్యాత్మ చింతచే
మాంసభక్షణవీడి ♦ హింసమాని
సన్మార్గ చరితులై ♦ సంసారకష్టముల్
ద్రుంచఁ గల్గియు మనో ♦ దృష్టి మరచి
బాధఁ జెందుచు మాయా ♦ బంధనంబులఁ జిక్కి
చప్పిడీ తనువున ♦ కొప్పదనుచు
పులుసుప్పుకారముల్ ♦ కలనైన వీడక
విప్రోత్తములె! యోగ ♦ విఫలులైరి
గీ॥ దీర్ఘ కాలంబునుండి దు ♦ ర్మార్గు లగుచు
మాంసభక్షణ విడువని ♦ మానవులకు
మోక్షసాధన కార్యముల్ ♦ సాగు టెట్లు?
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౭౧

సీ॥ మనుజాశనముగాని ♦ మాంసాదులనుగూడఁ
బులుసుప్పు కారముల్ ♦ గలిపి వండి
దుష్ట స్వభావమౌ ♦ దుంపలాకులు గూడఁ
బులుసుప్పు కారముల్ ♦ గలిపివండి
చెప్పఁగూడని పాడు ♦ చేదు కాయలుగూడఁ
బులుసుప్పు కారముల్ ♦ గలిపి వండి
రోఃపదార్థమునైనఁ ♦ దీపిసైతముఁ జేర్చి
పులుసుప్పు కారముల్ ♦ గలిపి వండి
గీ॥ భోజనముఁ జేయుటే మహా ♦ భోగమంచుఁ
దప్పఁ గనలేక వ్యాధుల ♦ కొప్పఁగొనుచు
మ్రింగువారికి యోగ మెు ♦ సంగరాదు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౮౨

సీ॥ ఉప్పుభక్షించు టే ♦ యుర్వియందతిరోత
పాడిఁగోరుటఁగూడ ♦ పరమరోత
మత్స్య మాంసములతో ♦ మనఁ దలంచుటరోత
కల్లుఁద్రావుట ♦ యంతకంటెరోత
గంజాయిసేవించి ♦ గాసిఁజెందుటరోత
మాయస్వరూపమౌ ♦ మహిమరోత
సతికి సంబంధించు ♦ ప్రతికార్యమును రోత
గతులెరుంగని మొండి ♦ బ్రతుకురోత
గీ॥ సత్యమెరుఁగని మనుజులీ ♦ కృత్యములను
వీడఁ జాలక మత్తులై ♦ విర్రవీఁగి
శ్రేష్ఠమ్ముగ నెంచి ప్రేమతోఁ ♦ జేతురకట!
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౮౩

సీ॥ ఉప్పుఁదినెడు జీవు ♦ లుర్విపై నున్నవే ?
పలువిధంబుల రోగ ♦ బాధఁ గనుచు
ఉప్పుఁదినెడుజీవు ♦ లుర్విపై నున్నవే?
యతిభుక్తికై మహా ♦ వెతలు గనుచు
ఉప్పుఁదినెడు జీవు ♦ లుర్విపై నున్నవే?
సంసార చింతతోఁ ♦ జావుఁగనుచు
ఉప్పుఁదినెడుజీవు ♦ లుర్విపై నున్నవే?
మిథ్యగాఁ జనిపోవు ♦ విద్యఁగనుచు
గీ॥ మోసపడి యేడ్చు జీవముల్ ♦ లేశమైన
లేవుధరపైని మానవుల్ ♦ లవణ రుచిని
మరిగి పలురీతి కష్టముల్ ♦ గరతు రకట!
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౪౪

సీ॥ మానవాహార స ♦ న్మహిమఁ జూచిన ఘనుం
డింతికై మదియందుఁ ♦ జింతఁగనునె?
మానవాహార స ♦ న్మహిమఁజూచిన ఘనుం
డేపదార్థమునైన ♦ నాపుకొనునె?
మానవాహార స ♦ న్మహిమఁజూచిన ఘనుం
డెప్పుడైనను హింస ♦ కొప్పుకొనునె?
మానవాహార స ♦ న్మహిమఁజూచిన ఘనుం
డెట్టివ్యాధులకైనఁ ♦ బట్టువడునె?
గీ॥ దీక్షమదిఁబెట్టి సృష్టి శో ♦ ధించెనేని
మానవుని దుష్ప్రయత్నముల్ ♦ మారిపోయి
జీవపరమాత్మలకు నైక్య ♦ భావమమరు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౪౫

సీ॥ సమభాగమై యుప్పు ♦ సర్వపర్ణములందుఁ
కలిసియుండఁగ రుచుల్ ♦ గానలేక
సమభాగమై యుప్పు ♦ సర్వశాకములందుఁ
కలిసియుండఁగ రుచుల్ ♦ గానలేక
సమభాగమై యుప్పు ♦ సర్వఫలములందు
కలిసియుండఁగ రుచుల్ ♦ గానలేక
సమభాగమై యుప్పు ♦ సర్వధాన్యములందుఁ
కలిసియుండఁగ రుచుల్ ♦ గానలేక
గీ॥ సత్యమిదె మంచిరుచులెల్లఁ ♦ జప్పిడంచు
మానవులు పాదులవణంబు ♦ మాటుపరిచి
కారమును జేర్చి తిని రోగ ♦ దూరులైరి
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౪౬
సీ॥ వసనాభి సేవ్యమైన ♦ సిసలుగా మ్రింగితే
ఘడియలో మృత్యుసం ♦ దడినిఁజూపుఁ
పాషాణ మేదైన ♦ లేశంబు మ్రింగితే
ఝాములోపల రుద్రి ♦ భూమిఁజూపుఁ
ఖనిజంబు లేవైన ♦ ననిశంబు మ్రింగితే
నెలలోన మరణ బా ♦ ధలనుజూపు
రసమిశ్రి మేదైనఁ ♦ గృషిఁజేసి మ్రింగితే
యేఁడాదిలో వల్ల ♦ కాఁడుఁజూపుఁ
గీ॥ గాని పులుసుప్పుకారముల్ ♦ గలిపి తినిన
మానవుల సుస్వరూపముల్ ♦ మాపుఁజేసి
సర్వకష్టంబులిడి పాడు ♦ చావుఁజూపు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౪౭

సీ॥ పర్ణముల్ మూలముల్ ♦ పండ్లు కాయలు దుంప
లాదిగాఁ గొన్నింటి ♦ నాదరముగఁ
బులుసుప్పు కారముల్ ♦ గలిపి నిత్యము వండి
మధురపదార్థముల్ ♦ మూటుపరిచి
తెగమెక్కి పొగరెక్కి ♦ జిగమీరుంగక దుఃఖ
వంతులై ఘోరదు ♦ రంతమైన
సంసారమున కొప్పి ♦ సత్యంబుఁగనఁజాల
కఖిలదోషంబులం ♦ దంటుఁజెంది
గీ॥ తీవ్రమగు రోగములతోడ ♦ తిప్పలుబడి
మేనుఁజెడఁగొట్టి సంతోష ♦ హానిఁజేయు
నరుల కేలాగు వైరాగ్య ♦ మెరుక పడును
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౪౭
సీ॥ పుట్టినప్పటి నుండి ♦ పురిటింటిలోఁగూడఁ
బొందు తైలములెల్లఁ ♦ బైకిఁ జమిరి
యుగ్గు ముక్కటములం ♦ దెగ్గుఁజూడక నిత్య
మతిశ్రద్ధతోఁ ♦ బొట్ట కతుకఁజేసి
కర్పూరమాదిగా ♦ ఘన విషంబుల నెల్లఁ
బెగమ్రింగి పాలిచ్చి ♦ తేజమడఁచి
పరియన్నమున కుప్పు ♦ సరిపుచ్చి నేతితోఁ
దినిపించి వ్యాధుల ♦ కనువు పరచి
గీ॥ తనువుఁ జెడఁగొట్టు నభ్యాస ♦ మునకుఁ దెచ్చి
మాతయే మానవాకార ♦ మహిమఁ జెరుచు
నెఱిఁగి వర్తించు పురుషుఁడే ♦ పరమగురుఁడు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౪౮

సీ॥ క్షితిపైని సరిలేని ♦ మతబోధ లొరులచేఁ
జేయింపవచ్చుఁ దాఁ ♦ జేయవచ్చు
నవనిపై సరిలేని ♦ యధికారమొరులచే
నడిపింపవచ్చుఁ దా ♦ నడుపవచ్చు
భూమిపై సరిలేని ♦ కామితంబొరులచేఁ
బొందింపవచ్చుఁ దాఁ ♦ బొందవచ్చు
ధరణిపై సరిలేని ♦ దానంబులొరులచే
నిప్పింపవచ్చుఁ దా ♦ నీయవచ్చుఁ
గీ॥ గాని పశుజాతిఫలితముల్ ♦ ఘనతఁ జేసి
యిష్టులై మ్రింగు మనుజుల ♦ దుష్టగుణము
మానిపింపఁగ లేరెట్టి ♦ జ్ఞానులైన
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౫౦

సీ॥ ఆచారమనునది ♦ యన్నమాదిగఁ గల్గు
వంటకంబుల కెల్ల ♦ నంటఁగట్టి
ముట్టరాదని కర్మ ♦ కట్టుఁగట్టిన వేద
శాస్త్రవేత్తలె యనా ♦ చారు లగుచు
చల్ల ఘృతంబులం ♦ దెల్లవారలు గల్గు
నెంగిల్లుఁ దినుచుండు ♦ టెఱిఁగియుండి
పలు హేయములఁ జేర్చి ♦ పచనపర్చినఁ గాని
తినవచ్చునని మహా ♦ ఘనతఁ జేసి
గీ॥ క్షీరమాదిగఁ గొన్ని ప ♦ దార్థములకు
నంటులేదని తెగమ్రింగి ♦ యమితమైన
నీతి బోధించుచుండి రీ ♦ భూతలమున
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౫౧

సీ॥ ధనధాన్యములు చేర్చి ♦ ఘనతఁ గాంచుటగాని
తను వశాశ్వతమంచుఁ ♦ దలఁపలేక
విభవంబనుచు గొప్ప ♦ సభలు చేయుటగాని
తత్త్వభావముఁ జూచి ♦ తరచలేక
కుటిలమౌ నీతోక్తు ♦ నటనఁ జేయుటగాని
ఘటశుద్ధివిధు లేమిఁ ♦ గాంచలేక
పిండివంటలతోడఁ ♦ దిండి మెక్కుటగాని
యమాభ్యాసయోగంబు ♦ నరయలేక
గీ॥ మాయపను లెల్ల శ్రద్ధతోఁ ♦ జేయు మూఢ
మానవులు సత్యమార్గంబు ♦ మరచి సాధు
నిందఁ జేతురు దుష్కర్మ ♦ నిరతులగుచు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౧౨

సీ॥ ఉపయోగమని మంత్ర ♦ జపదీక్షఁ గావింప
నది మహావ్యర్థ మీ ♦ యవనియందు
జయవిలాసములతో ♦ జగమెల్లఁ బాలింప
నది మహావ్యర్థ మీ ♦ యవనియందు
సతిసుతాదులఁ గూడి ♦ సద్యశం బార్జింప
నది మహావ్యర్థ మీ ♦ యవనియందు
మన్ను సువర్ణమౌ ♦ మహిమ సంపాదింప
నది మహావ్యర్థ మీ ♦ యవనియందు
గీ॥ దేహయంత్రంబునం బట్టి ♦ యూహలెన్నొ
కలిగి పలుదుఃఖములఁ బెట్టి ♦ తొలఁగిపోవు
తెలిసియుండియు నరులు ను ♦ స్థిరతఁ గనరు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౧౩

సీ॥ సద్వంశ జనితుఁడౌ ♦ విద్వాంసుఁడైనను
విఖ్యాతిఁగల సత్క ♦ వీంద్రుఁడైన
మంత్రిచింతనసల్పు ♦ మహనీయుఁడైనను
వన్నెకెక్కిన ధైర్య ♦ వంతుఁడైన
నతిసత్యచరితుఁడౌ ♦ క్షితికాంతుఁడైనను
వాసిఁగాంచినధర్మ ♦ వైద్యుఁడైన
నరసాగ్రగణ్యుఁడౌ ♦ సంసారియైనను
బుణ్యయాత్రలఁజేయు ♦ ధన్యుఁడైనఁ
గీ॥ దుదకుఁ బుడమిని సర్వంబు ♦ వదలివేసి
కోరికలువీడి తెగనవ్వి ♦ యూరిబైట
వల్లకాటికిఁ జేరఁగా ♦ వలసివచ్చు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౫౪

సీ॥ రాజ్యమేలుచు ధర్మ ♦ రక్షఁజేయుచు నున్న
సర్వకర్మలు సదా ♦ సలుపుచున్న
భూమి సంపాదించి ♦ క్షేమపద్ధతిఁ గన్న
నిండ్లుగట్టించుట ♦ కిష్టమున్న
నతిద్రవ్యమార్జించి ♦ బ్రతుకఁజూచుచునున్న
ధరణిపై ఘనముగాఁ ♦ దిరుగుచున్న
నవసరంబగు వృత్తు ♦ లధికంబుగానున్న
సగమైన వెన్నియో ♦ మిగిలియున్నఁ
గీ॥ గాలమాసన్నమైనచోఁ ♦ గట్టిపెట్టి
మాటలాడక వ్యర్థులై ♦ మట్టిఁగలియు
నొరిఁగియుండియు నరులాత్మ ♦ గురుతుఁగనరు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౫౫

సీ॥ అకళంకవంతుఁడౌ ♦ సుకవీంద్రుఁడైనఁ దా
నతికష్టపడు కాల ♦ గతినిఁబట్టి
అతిపుణ్యనిరతుఁడౌ ♦ నాచార్యుఁడైనఁ దా
నతికష్టపడు కాల ♦ గతినిఁబట్టి
అతిధర్మయుక్తుఁడౌ ♦ క్షితికాంతుఁడైనఁ దా
నతికష్టపడు కాల ♦ గతినిఁబట్టి
అతిధైర్యశీలుఁడౌ ♦ మతికర్తయైనఁ దా
నతికష్టపడు కాల ♦ గతినిఁబట్టి
గీ॥ కాలగతివల్ల మానవుల్ ♦ నేలఁగలియు
టెఱిఁగి యజ్ఞానవంతులై ♦ మఱచిపోయి
సర్వదోషంబు లార్జింతు ♦ రార్యయందు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౫౮

సీ॥ ప్రాణమేగిన వెన్క ♦ ప్రతిమానవునిగొప్ప
వల్లకాఁటను గాన ♦ వచ్చుచుండ
నూపిరేగిన వెన్క ♦ నుద్యోగములశక్తి
వల్లకాఁటను గాన ♦ వచ్చుచుండ
మృతివహించిన వెన్క ♦ సతిసుతాదులప్రేమ
వల్లకాఁటను గాన ♦ వచ్చుచుండఁ
జచ్చిపోయిన వెన్క ♦ సౌందర్యములరీతి
వల్లకాఁటను గాన ♦ వచ్చుచుండ
గీ॥ లెక్కఁజూడక వ్యర్థమౌ ♦ దుఃఖములకుఁ
బాత్రులైనట్టి మానవ ♦ మాత్రులవని
స్థిరత రాత్మానుభవసుఖం ♦ బెరుఁగుటెట్లు?
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౫౯

సీ॥ ప్రాణముల్ పోగానె ♦ ప్రతిమానవుని గాత్ర
మును బంధుమిత్రులై ♦ నను సహించి
నామస్వరూపముల్ ♦ నాశనంబొనరింప
సతిసుతాదుల నెల్ల ♦ హితవుపరచి
రుద్రభూమికిఁ జేర్చి ♦ ఋణబంధములఁ గోసి
మట్టిలోపలఁ గల్పి ♦ మగిడివచ్చి
పిన్నపెద్దలుఁ జూడఁ ♦ దెచ్చి కార్యము లెల్లఁ
జేసి మహాత్ములై ♦ గాసిఁ జెందు
గీ॥ మానవులు దేహధర్మంబుఁ ♦ గానలేవి
పనికిమాలిన యాతిమాయ ♦ పనులవల్ల
విమల వైరాగ్యసంగతుల్ ♦ వినరు జగతి
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య ! ౫౮

సీ॥ ధనధాన్యములు బంధు ♦ జనములాదిగఁ గల్గు
పరివారమేమియుఁ ♦ బనికిరాక
మిథ్యగాఁ జనిపోవు ♦ సద్యోగమునఁ గల్గు
ధీరత్వమేమి యు ♦ క్రూరతరాక
బుద్ధి నేరకతప్పు ♦ భక్తిచే నార్జించు
చేవతో నేమియుఁ ♦ జేయలేక
సతిసుతాదులు చెంత ♦ పతిచింతతోఁ జేయు
ఘనరవంబేమియుఁ ♦ గానలేక
గీ॥ యూపిరేగిన వెంటనే ♦ యూరిబైట
రుద్రభూమికిఁ బనిపెట్టి ♦ ఋణముఁ దీర్చు
కొరిఁగియుండియు మానవుల్ ♦ స్థిరముగనరు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౫౯

సీ॥ తల్లిదండ్రులు నక్క ♦ చెల్లెండ్రు బావలు
నన్నదమ్ములు మోద ♦ మందులెల్ల
నాలుబిడ్డలు సొంత ♦ యత్తమామలు సదా
యసమానురాగులై ♦ మసలులెల్ల
నఖిలవిద్యలు మంచి ♦ సఖులు బంధుశ్రేణి
పశుధనంబులు గొప్ప ♦ వసతులెల్ల
జగతిపై స్థావర ♦ జంగమాదులతోడ
నిండి కన్పించు బ్ర ♦ హ్మాండమెల్లఁ
గీ॥ గన్నమాసినతోడనే ♦ సున్నయగుచు
మాయమైపోవు సంగతి ♦ మరచి సర్వ
పాపములఁ జేయుచుందు రీ ♦ పాడునరులు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౬౦

సీ॥ ప్రాణముల్ దేహమం ♦ దానియుండఁగ భక్తి
గురునియోగమునందు ♦ గుదురవలయుఁ
గుదిరినంతనె తత్త్వ ♦ మెదయందుఁ దలపోసి
మాయకార్యములెల్ల ♦ మానవలయు
మానినంతనె సర్వ ♦ మాలిన్యములుఁ బోయి
యచలస్వరూపంబు ♦ నందవలయు
నందినంతనె మోద ♦ మంది మానవులెల్ల,
నంతసంబునఁ బూజ ♦ సలుపవలయుఁ
గీ॥ గాని టక్కరివృత్తితో ♦ మేనుజెరిచి
మదికి వెలఁబెంచి జీవించు ♦ మనుజుఁ డెట్లు
నిర్వికల్పసమాధిలో ♦ నిలువఁ గలఁడు?
రాజయోగీంద్ర! లక్ష్మి నా ♦ రాయణార్య! ౬౧

సీ॥ వేదాంతినని సదా ♦ వాదించినంతనే
యోగమొప్పునె లోన ♦ బాగులేక
యతిపండితుఁడనంచు ♦ మతినెంచినంతనే
మాటలొప్పునె శాస్త్ర ♦ సూటిలేక
భాగ్యవంతుఁడనంచు ♦ భావించినంతనే
చర్యలొప్పునె ద్రవ్య ♦ శక్తిలేక
కడుబలాఢ్యుఁడనంచుఁ ♦ గర్వించినంతనే
పంతమొప్పునె దేహ ♦ పటిమలేక
గీ॥ హఠము సాధింతునని యోగ ♦ మఠముఁజేర
నఖిలవేదాంతసారమై ♦ నట్టిరాజ
యోగమొప్పునె చిచ్ఛక్తి ♦ బాగులేక
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౬౨

సీ॥ రాజయోగినిఁ జూచి ♦ పూజసల్పక మహా
పలుగాకివాక్యముల్ ♦ బలుకుచుండి
గురుభావమునఁగల్గు ♦ గుర్తుఁగాంచక సదా
యాశలోఁబడిపోయి ♦ యడలుచుండి
మనసునిల్కడలేని ♦ మాటలాడుచు ఘోర
విషయానురాగులై ♦ మసలుచుండి
యేకభావముఁ బాసి ♦ యేడ్పు యంతయు వీడి
సర్వదోషములతోఁ ♦ జచ్చుచుండి
గీ॥ సృష్టిఁ గనలేక యాశతోఁ ♦ గష్టమొందు
తెలివిమాలిన యాచార ♦ ములనుజేయు
నరులకేలాగు పరమార్థ ♦ మెరుకపడును?
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౬౩

సీ॥ దేశాటనంబెట్లు ♦ దేహశుద్ధినిఁ జేయు
గురుకటాక్షమున సు ♦ స్థిరతఁగనక
కల్లమంత్రము లెట్లు ♦ కర్మశుద్ధినిఁ జేయు
గురుకటాక్షమున సు ♦ స్థిరతఁగనక
శిలల రూపములెట్లు ♦ చిత్తశుద్ధినిఁ జేయు
గురుకటాక్షమున సు ♦ స్థిరతఁగనక
అడవిలోనునికెట్లు ♦ లాత్మశుద్ధినిఁ జేయు
గురుకటాక్షమున సు ♦ స్థిరతఁగనక
గీ॥ పిచ్చిలోఁబడి యింద్రియా ♦ పేక్షవలన
మాయపనులిట్లుజేసి యు ♦ మేయమైన
దుఃఖములఁ బొందుచుందు రీ ♦ తిక్కనరులు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౬౮

సీ॥ నిర్మలాకారమౌ ♦ నిర్గుణబ్రహ్మంబుఁ
గనలేక సన్మార్గ ♦ మునకుఁదప్పి
మోసయుక్తంబైన ♦ వేషముల్ ధరియించి
దుష్టవర్తనలచేఁ ♦ గష్టపడుచు
నస్నసద్భావముల్ ♦ సున్నజుట్టుకపోవ
మంత్రోపదేశమన్ ♦ మాయవలన
గురుధర్మమని శిష్య ♦ వరులసమ్మతిఁజేసి
పాదతీర్థములిచ్చి ♦ బాధపెట్టు
గీ॥ ఘోరదుర్మార్గమునఁజొచ్చి ♦ మేరమీరి
సంచరింపుచు సృష్టిగు ♦ ర్తించలేని
నరుని సద్గురువనిచెప్ప ♦ నగవుగాదె?
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౬౯

సీ॥ ఆలయంబులఁగట్టి ♦ యధికుఁడైనంతనే
పరమాత్మ ఘనతత్త్వ ♦ మెరుఁగుటెట్లు?
పుణ్యయాత్రల కేగి ♦ పూజ్యుఁడైనంతనే
పరమాత్మఘనతత్త్వ ♦ మెరుఁగుటెట్లు?
సత్రముల్ గట్టించి ♦ సరసుఁడైనంతనే
పరమాత్మఘనతత్త్వ ♦ మెరుఁగుటెట్లు?
యాగముల్ చేయించి ♦ త్యాగియైనంతనే
పరమాత్మఘనతత్త్వ ♦ మెరుఁగుటెట్లు?
గీ॥ స్థిరముఁ బరికించు గురువర్యుఁ ♦ డెఱిఁగినట్టి
శుద్ధమై నిత్యమై సుప్ర ♦ సిద్ధమైన
యాత్మభావంబుఁ దెలియ కీ ♦ యవనియందు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రామణార్య! ౭౧
సీ॥ లోఁజూపుఁ జూడక ♦ లోకంబుఁజూచితే
పలువిధంబుల దుఃఖ ♦ ఫలితమిచ్చు
లోకవృత్తులు మాని ♦ లోఁజూపుఁజూచితే
దేహమందలి గుట్టుఁ ♦ దెలియవచ్చు
నాకదానిఁబూని చే ♦ రాకదానిఁజూచితే
తోఁకఁగానని చెడ్డ ♦ చావువచ్చు
స్థిరముగా నాకదాని ♦ నిరతంబుఁజూచితే
పరలోకసుజ్ఞాన ♦ మెరుఁగవచ్చు
గీ॥ కాని దానిని వీడి యా ♦ వనినదానిఁ
జిత్తమునఁజేర్చి యిహలోక ♦ చింతఁగాల్చి
ముక్తిఁగాంచిన మనుజుండు ♦ ముఖ్యుఁడవని
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రామణార్య! ౭౨

సీ॥ భూలోకమంతయుఁ ♦ బాలించి నుతిఁగొన్న
చక్రవర్తులశక్తి ♦ చలనమయ్యె
నాలోచనలఁ జేసి ♦ చాలఁగా సిరిఁగొన్న
మంత్రివర్యులశక్తి ♦ మాయమయ్యె
నుద్యోగములఁ జాల ♦ బోషించి పనిఁగొన్న
పరిజనంబులశక్తి ♦ భగ్నమయ్యె
ధరణిసేవ్యముఁ జేసి ♦ స్థిరముఁ జే యనుకొన్న
పంటకాపులశక్తి ♦ పతనమయ్యె
గీ॥ నయ్యయో సర్వమిటుఁ బాసి ♦ యరుగు నప్పు
డేమి మోసుకపోవునో ♦ యెరుక లేని
కష్టనరజన్మ మేటికీ ♦ సృష్టియందు ?
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య ! ౬౮

సీ॥ బాలప్రాయము సాను ♦ కూలంబుగానట్టి
యాటతో సరిపెట్టి ♦ దాటఁబెట్టి
యౌవనంబును స్త్రీల ♦ యాశలోఁ బడఁగొట్టి
చింతతో సరిపెట్టి ♦ చిక్కఁబెట్టి
కౌమారమును లోభ ♦ కాంక్షలోఁ బడఁగొట్టి
గడవతో సరిపెట్టి ♦ గాసిపెట్టి
వృద్ధాప్యమును రోగ ♦ వృద్ధిలోఁ బడఁగొట్టి
బాధతో సరిపెట్టి ♦ ఖేదపెట్టి
గీ॥ మంచిదశ లెల్ల నీరీతి ♦ ముంచఁబెట్టి
మృత్యుముఖమునఁ బడిపోయి ♦ మూల్గిచచ్చు
నరుఁడు సుజ్ఞానమున కెప్పు ♦ డర్హుఁడగును?
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౬౯

సీ॥ సంసారమునఁజేరి ♦ సతిసుతాదులఁగోరి
వెతలుబొందినవాఁడె ♦ వెఱ్ఱివాఁడు
హంసభావముఁబాసి ♦ హింస నిత్యముఁజేసి
రోగముల్ గనువాఁడె ♦ మూఁగవాఁడు
ఘనతత్త్వమును రోసి ♦ తనువుఁ బోషణఁజేసి
మోసపోయినవాఁడె ♦ మొండివాఁడు
దుష్టచిత్తముదోఁచి ♦ సృష్టిభేదముఁజేసి
చచ్చిపోయినవాఁడె ♦ పిచ్చివాఁడు
గీ॥ గాని మనుజులు పరిపూర్ణుఁ ♦ గాంచలేని
వెఱ్ఱిమొదలైన పేర్లుంచి ♦ వెఱ్ఱులగుచు
సంతసింతురు పరమార్థ ♦ చింతలేక
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౨౦

సీ॥ మొదట సంసారంబు ♦ మోసి యేడ్చిన శుంఠ
తనయునిపైఁ బెట్టి ♦ తర్లిపోయె
దాని నాతఁడు మోసి ♦ మానక మరికొంత
గూర్చి పుత్త్రునకిచ్చి ♦ కూలిపోయె
నద్దాని ధరియించి ♦ హద్దుగానక మోసి
యతనిపుత్త్రునకిచ్చి ♦ యడఁగిపోయె
నట్టిదానిని నాతఁ ♦ డట్టులో తెగమోసి
సతిసుతాదులకిచ్చి ♦ సమసిపోయె
గీ॥ బహుతరంబులనుండి యీ ♦ బాధఁబొందు
చెఱఁగి మానవు లీమాయ ♦ గుఱి ధరించి
కూలుచున్నారు పరమాత్మ ♦ గుర్తుఁదప్పి
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౨౧

సీ॥ తల్లిదండ్రులతప్పు ♦ తనయుఁడై జన్మించె
నాతప్పు మరియొక్క ♦ టాఁడుదయ్యె
నట్టితప్పులరెంటి ♦ కిష్టమా రీతిగా
మాయవావులుపెట్టి ♦ న్యాయమంచు
చెప్పి తప్పుడుపెండ్లిఁ ♦ జేసి ఘోరంబైన
కర్మలోఁబడఁద్రోసి ♦ కాళ్లుచాఁచి
పలుగుచర్యలు జూడఁ ♦ దలపెట్టి నీచులై
కపట వర్తనపల్కు ♦ కలిను లవని
గీ॥ మమతఁ జెన్నొంద స్త్రీయంత్రి ♦ మహిమవలన
తప్పువిషయంబులే సదా ♦ చెప్పుకొనుచు
నిలువ నియ్యరు సత్యంబు ♦ నిమిషమైన
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౨౨

సీ॥ మనసులో విభ్రాంతి ♦ మానఁజాలక మాయ
కట్టులోఁబడి జన్మ ♦ గుట్టులేక
తల్లియాదిగఁగల్గు ♦ తన కున్నదంతయు
స్వప్నతుల్యమటంచు ♦ జ్ఞప్తిలేక
బుద్ధిలేకేడ్చి యీ ♦ భూమియం దిసుమంత
మోసిపట్టుక వెళ్లు ♦ నాశలేక
తీరని చింతలోఁ ♦ జేరి సౌఖ్యమువీడి
బాధకోర్చుచు దేహ ♦ శోధలేక
గీ॥ పోవుచున్నారు చిత్రమా ♦ పోలికలతో
గుణము చెడిపోయి సృష్టిపై ♦ గుర్తుఁదప్పి
యోగమొప్పక యీపాడు ♦ భోగపరులు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౨౩

సీ॥ ముట్టులోఁపలఁబుట్టు ♦ గుట్టరుంగని వట్టి
మురికిదేహమునకి ♦ మురిపెమేల?
నవరంధ్రములవెంట ♦ ద్రవముజాఁరెడువట్టి
పాడుదేహమునకి ♦ పదవులేలఁ?
బిల్లలాదిగ వీడి ♦ వల్లకాఁటికిఁజేరు
తుచ్ఛదేహమునకి ♦ గచ్ఛులేలఁ?
జచ్చినఁ దరువాతఁ ♦ బుచ్చివాసనఁగొట్టు
కుళ్లుదేహమునకి ♦ కులుకదేలఁ?
గీ॥ నంచు మదియందుఁ దలఁపకి ♦ యల్పనరులు
క్రూరవృత్తులు జేయుచుఁ ♦ గోరికలను
విడువఁజాలరు త్రిగుణ యా ♦ గడమువలన
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౭౪
సీ॥ ఆయువెంచక మాయ ♦ కాయంబుఁగని మహా
తుచ్ఛులై సర్వదా ♦ మెచ్చుచుండి
వంచనెంచక మాయ ♦ వర్ణంబుఁగని మహా
యధములై సర్వదా ♦ వదరుచుండి
భారమెంచక మాయ ♦ భాగ్యంబుఁగని మహా
దొంగలై సర్వదా ♦ పొంగుచుండి
క్షేమమెంచక మాయ ♦ క్షేత్రంబుఁగని మహా
మూఢులై సర్వదా ♦ మురియుచుండి
గీ॥ నిత్యవస్తువు గుర్తించు ♦ నీతిఁదప్పి
లోకసుఖముల కింద్రియ ♦ లోలురగుచు
సంతసింతురు దుర్జనుల్ ♦ చింతఁగనుచు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౭౫

సీ॥ బూతులోపలఁ బుట్టి ♦ బూతునే చేపట్టి
నరులు బూతులటంచు ♦ నవ్వనేల?
బూతుకై మదిఁబెట్టి ♦ బూతు నిత్యముఁదట్టు
నరులు బూతులటంచు ♦ నవ్వనేల?
బూతుకై యాశించి ♦ బూతు నుపాసించు
నరులు బూతులటంచు ♦ నవ్వనేల?
బూతు లక్ష్యముఁజేసి ♦ బూతులో కనుమూయు
నరులు బూతులటంచు ♦ నవ్వనేల?
గీ॥ బూతు మానవలోక పరి ♦ ఖ్యాతియైన
మూలమూహించి నిజమెంచి ♦ ముదముఁగాంచు
నట్టి సుజ్ఞానమెరుఁగకే ♦ యవనియందు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౭౬
సీ॥ జాతంబుఁ దెల్పఁగా ♦ బూతంచు నిరసించి
బూతులోఁ బడియుండి ♦ నీతిలేక
మరణంబుఁ దెల్పఁగా ♦ సరిగాదు పొమ్మంచు
శిక్షలోఁ బడియుండి ♦ దీక్షలేక
యోగంబుఁ దెల్పఁగా ♦ బాగుగాదని యెంచి
కట్టులోఁ బడియుండి ♦ గుట్టులేక
సత్యంబుఁ దెల్పఁగా ♦ నిత్యంబు నిందించి
మాయలోఁ బడియుండి ♦ హాయిలేక
గీ॥ మానవులు నిత్య భావంబు ♦ మరచిపోయి
వలయుదానిని దప్పఁగాఁ ♦ దలఁచి మాని
కానిపను లెల్లఁ జేయఁగాఁ ♦ బూనిరకట!
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౭౭

సీ॥ సారమై ఘనఘటా ♦ ధారమా వీర్యంబుఁ
బెక్కురీతుల నష్ట ♦ పెట్టు చుండి
బ్రహ్మ రంధ్రమునందుఁ ♦ బ్రవహించు సద్వీర్య
మతి నష్టమైపోయి ♦ యడలుచుండి
సుస్థిరంబౌ మనో ♦ సుఖమిచ్చు వీర్యంబుఁ
బలువిధంబులఁ బాడు ♦ పరుచు చుండి
ప్రాణ స్వరూపమై ♦ ప్రఖ్యాతిఁ గను వీర్య
మనువ్యర్థ మొనరించి ♦ మరియు చుండి
గీ॥ తుచ్ఛులై యోగసాధనం ♦ బిచ్చు వీర్య
హానిఁ గావించు నశనంబు ♦ మానలేని
మానవుల కెట్లు బిందుధా ♦ రణముగల్గు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౨౮.

సీ॥ స్త్రీయంత్రమున సదా ♦ చిక్కియేడ్చుచు దేహ
మోక్ష మెంచక పాప ♦ దీక్షఁబూని
లోక చింతను దూరి ♦ పాకులాడుచు మనో
స్థిర మెంచ కార్య సం ♦ కరముఁ బూని
సర్వంబుఁ దనదంచు ♦ సంగ్రహించుచు ముందు
గతిఁగాన కతిమూఢ ♦ మతముఁ బూని
పాడువృత్తులఁ జేయఁ ♦ బాట్లు బొందుచు లోక
సృష్టిఁగాంచక కర్మ ♦ నిష్ఠఁ బూని
గీ॥ బుద్ధి చాలక వెతఁగాంచి ♦ హద్దుఁదప్పి
వివరమెంచని మనుజుఁడీ ♦ యవనియందు
మోసపోవును హీనసం ♦ తోషియగుచు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౨౯

సీ॥ ధరణియం దతిహీనదశఁ ♦ గాంచునది యైన
మంకు దైనను సదా ♦ మాయ దైనఁ
గుల్లు దైనను మహా ♦ కుష్ఠరోగవు దైన
మోటు దైనను ♦ బొట్టకూటి దైన
దొంగ దైనను నడ్డి ♦ వంగియున్న దియైన
నెండిపోయిన దైన ♦ మొండి దైన
వంటరానిది యైన ♦ నతిపాపి యైనను
గట్టపెట్టునదియిం ♦ కెట్టి దైనఁ
గీ॥ బుడమియం దాఁడురూపమై ♦ పుట్టెనేని
నమ్మి పాలేరు తనము కై ♦ నరుఁ డొకండు
సిద్ధపడి కాఁచుకొనియుండు ♦ సిగ్గులేక
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౮౦

సీ॥ వేదశాస్త్రములెల్ల ♦ బోధఁ గాంచినఁ గాని
తప్పుమార్గము వీడు ♦ ధన్యుఁ డేఁడి?
సర్వతీర్థములలో ♦ స్నానమాడినఁ గాని
తప్పుమార్గము వీడు ♦ ధన్యుఁ డేఁడి?
పలుమతంబులు నేర్చి ♦ పంతమాడినఁ గాని
తప్పుమార్గము వీడు ♦ ధన్యుఁ డేఁడి?
తలక్రిందుగాఁ బెట్టి ♦ తపముఁ జేసినఁ గాని
తప్పుమార్గము వీడు ♦ ధన్యుఁ డేఁడి?
గీ॥ దేహమునఁ బ్రాణ ముండఁగాఁ ♦ దెలిసి తప్పు
మార్గమును వీడి వర్తించు ♦ మహితయశుఁడు
కానఁగా రాఁడు యిహలోక ♦ కాముకులలొ
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౮౧

సీ॥ రుచిఁజూడఁజిహ్వకు ♦ ఋణముతీరినది గోరి
విడువఁ డింద్రియములకత్త ♦ లడఁచు టెట్లు?
వాసనకై ముక్కు ♦ కాశ తీరినదిగోరి
విడువఁ డింద్రియములకత్త ♦ లడఁచు టెట్లు?
సుందరంబును గూడ్ల ♦ కాశ దీరినదిగోరి
విడువఁ డింద్రియములకత్త ♦ లడచు టెట్లు?
వినఁగర్ణములకైనఁ ♦ బనికిరానిదిగోరి
విడువఁ డింద్రియములకత్త ♦ లడచుఁ టెట్లు?
గీ॥ కలుష సంసారదుఃఖ సం ♦ కలితమైన
విషయ సుఖవాంఛ మనుజుండు ♦ విడువఁజాల
కవనిపై వ్యర్థుఁడగుచుండు ♦ నక్కటకట?
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౮౨

సీ॥ మంత్రముల్ సాధించు ♦ మనుజోత్తమునిశక్తి
స్త్రీయంత్రమునఁ జిక్కి ♦ శిధిలమగుచు
రాజ్యభారముఁ బూను ♦ రాజోత్తమునిశక్తి
స్త్రీయంత్రమునఁ జిక్కి ♦ శిధిలమగుచు
ధనముతోఁ దులఁదూగు ♦ ఘనమానవునిశక్తి
స్త్రీయంత్రమునఁ జిక్కి ♦ శిధిలమగుచు
జగమంతటిని గెల్చు ♦ మగవాని ధీశక్తి
స్త్రీయంత్రమునఁ జిక్కి ♦ శిధిలమగుచు
గీ॥ మాయమైపోవు సంగతి ♦ మరచిపోయి
క్రూరులై శాంతి సంతోష ♦ దూరులగుచుఁ
దిరుగు నరులకు సుజ్ఞాన ♦ మెరుకపడునె?
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౮౩

సీ॥ వారములత్ మాసముల్ ♦ వత్సరంబులు గూడ
కాంతపైఁ జింతతోఁ ♦ గడచిపోవు
వేదముల్ వాదముల్ ♦ మోదంబులును గూడ
కాంతపైఁ జింతతోఁ ♦ గడచిపోవు
మంత్రముల్ యంత్రముల్ ♦ తంత్రంబులునుగూడ
కాంతపైఁ జింతతోఁ ♦ గడచిపోవు
రాగముల్ భోగముల్ ♦ రోగంబులును గూడ
కాంతపైఁ జింతతోఁ ♦ గడచిపోవు
గీ॥ వంతమునకేమి నిల్వ దీ ♦ యవనియందుఁ
బరమవైరాగ్యమొక్కటే ♦ స్థిరముఁగాంచుఁ
గాన మానవుఁ డద్దానిఁ ♦ బూనవలయు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౭౪

సీ॥ సంతోషపడి తుచ్ఛ ♦ సంసారమునఁ జేరి
మనమునం దత్యంత ♦ మమతఁగాంచి
యీషణత్రయముచే ♦ గాసిల్లిమాయలోఁ
బడి కర్మకాండతో ♦ బాధఁగనుచుఁ
జెను దోషములకంటు ♦ కొని విషంబులనెల్ల
మ్రింగి రోగములచే ♦ భంగమొంది
విఫలులై చనిపోవు ♦ విద్యఁ గైకొని సత్య
మెట్టిదో చూడలే ♦ రట్టివరుల
గీ॥ కెట్లు హఠయోగమున వాయు ♦ పట్లు దెలియు
శుష్కవేదాంత వాక్యముల్ ♦ ముష్కరముగఁ
బల్కి గర్వించు నజ్ఞాన ♦ భ్రాంతిగాని;
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౭౫

సీ॥ పుట్టి చచ్చుటఁబాప • పుణ్యంబు లిడుమహా
మహిమచే నుప్పొంగు • మనుజులెల్ల
సకలసౌభాగ్యముల్ • సంగ్రహించెడు మనో
మహిమచే నుప్పొంగు • మనుజులెల్ల
నుద్యోగ శక్తి నీ యుర్వియం • దిటుమాయ
మహిమచే నుప్పొంగు • మనుజులెల్ల
సుఖ దుఃఖములరెంటి నొకరీతి • నిడు కాల
మహిమచే నుప్పొంగు • మనుజులెల్ల
గీ॥ భ్రమసి ధర్మార్థకామ మో • క్షములటంచు
వెలఁదులను గూడి మితిలేని • వెతలఁ జెంది
ఘటముఁ జెడగొట్టుచున్నారు • హతముఁ గనక
రాజయోగీంద్ర! లక్ష్మీనా • రాయణార్య! ౮౬

సీ॥ అగ్ని సంపర్కమే • యాశకు శిరముగా
మదవతి కూటమే • హృదయముగను
ఘనకార్య చింతలే • జ్ఞానేంద్రియములుగా
నవికొన్ని కర్మేంద్రి • యములుగాఁగ
మెరుకఁగల్గిన పనుల్ • నరములెమ్ములుగాఁగ
కల్లచేష్టలు రక్త • నాళ్లుగాఁగ
హానివృద్ధులు లెక్క • లేని రోమములుగా
నిహలోక భ్రాంతియే • దేహముగను
గీ॥ మానవాకారమై సదా • మాయఁ జేయు
నాశరూపంబు గుర్తించి • కోసివేయు
పురుషసింహుండె యోగ సం • పూర్ణుఁ డవని
రాజయోగీంద్ర! లక్ష్మీనా • రాయణార్య! ౮౭

సీ॥ తల్లిదండ్రులు చచ్చి ♦ వల్లకాటికిఁ జేరు
కరిఁగి యంతటిలోన ♦ మరచిపోయి
సంసారమునఁజొచ్చి ♦ చచ్చిరేడ్చియుఁ గూలు
కరిఁగి యంతటిలోనె ♦ మరచిపోయి
మాయకార్యము లెల్ల ♦ మట్టిలోపలఁ జేరు
కరిఁగి యంతటిలోనె ♦ మరచిపోయి
సర్వభాగ్యంబు లీ ♦ యుర్వియందే వీడు
కరిఁగియంతటిలోనె ♦ మరచిపోయి
గీ॥ ద్రవ్యమార్జించుటుత్తమ ♦ ధర్మమంచు
నాశ వీడక రిత్త సం ♦ తోషములకు
బద్ధులగుదురు మానవుల్ ♦ హద్దుఁదప్పి
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౮౮
సీ॥ ఒకప్రాణికొరకు వే ♦ రొకటి గ్రాసముఁ జేర్చి
యుంచుమృగంబు లీ ♦ యుర్విఁగలవె?
యొకప్రాణికొరకు వే ♦ రొకటి గ్రాసముఁజేర్చి
యుంచెడుపక్షు లీ ♦ యుర్విఁగలవె?
యొకప్రాణికొరకు వే ♦ రొకటి గ్రాసముఁజేర్చి
యుంచువృక్షంబు లీ ♦ యుర్విఁగలవె?
యొకప్రాణికొరకు వే ♦ రొకటి గ్రాసముఁజేర్చి
యుంచెడుజీవు లీ ♦ యుర్విఁగలవె?
గీ॥ కాని మానవు లద్దానిఁ ♦ బూనిపట్టి
భ్రాంతిలోఁబడి సంసార ♦ చింతఁబొంది
కూలుచున్నారు సృష్టిపై ♦ గుర్తు లేక
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౮౯

సీ॥ పలు మోసముల కంటు ♦ బడి లంచములు బట్టి
విధవ తీర్పులు జేయు ♦ నధముఁడొకఁడు
బీద వాండ్రను బట్టి ♦ పీడించి తుచ్ఛమౌ
కార్యముల్ జేయించు ♦ కఠినుఁడొకఁడు
ఇరుపక్షముల న్యాయ ♦ మరయనేరక క్రోధ
వంతుఁడై వాగు దు ♦ రంతుఁడొకఁడు
మాయా వినోదియై ♦ మహిమఁ జూపుచు నోటి
దూలకై తిట్టు దు ♦ ర్శీలుఁడొకఁడు

గీ॥ ఇట్టి నీచులు ధరణిపైఁ ♦ గట్టుఁదప్పి
చెనఁటి యుద్యోగమునఁ జాల ♦ ఘనతఁజూపి
సంతసింతురు సన్మార్గ ♦ చింత లేక
రాజయోగీంద్ర! లక్ష్మనా ♦ రాయణార్య! ౯౦

సీ॥ ఆచారములు చచ్చి ♦ యతినీచములు హెచ్చి
కరువు చిగిర్చెడి ♦ కాలమయ్యె
నజ్ఞానమును దాల్చి ♦ సుజ్ఞానమును గాల్చి
మేలు కోర్వని దుష్ట ♦ కాలమయ్యె
సృష్టిసర్వము మారి ♦ నష్టముల్ చేకూరి
గోలగల్గెడు చెడ్డ ♦ కాలమయ్యె
కుల వృత్తు లిలదాగి ♦ వెలపైకి చెలరేగి
కష్ట మబ్బెడు పాడు ♦ కాలమయ్యె

గీ॥ నయ్యయో! యిప్పుడేయిట్టు ♦ లయ్యె జగతి
ముందికెటువంటి గొప్పచే ♦ టొందవలెనో?
తెలిసి తెలియఁగఁ జాలరీ ♦ పలుగు నరులు
రాజయోగీంద్ర! లక్ష్మనా ♦ రాయణార్య! ౯౧

సీ॥ అవనిపై నరులయం ♦ దతిహీనుఁ డైనను
సర్వ విద్యలుఁగల్గు ♦ సరసుఁ డైనఁ
బనికిమాలిన వట్టి ♦ చెనఁటివాఁ డైనను
ఘన శాంతుఁడౌ గొప్ప ♦ ధనికుఁ డైనఁ
జోరుఁ డైనను సదా ♦ చారుఁ డైనను మహా
రోగియైనను మంచి ♦ భోగియైనఁ
మూలమెంచని వట్టి ♦ మూర్ఖ చిత్తుం డైన
వాసికెక్కిన ధైర్య ♦ వంతుఁ డైన
గీ॥ నెట్టి వాఁ డైన సృష్టియం ♦ దెరుక జెందిఁ
మనసు నిలుపుట కొక విద్య ♦ మహిని గలదు
గానియద్దాని మానవుల్ ♦ గాంచు టరుదు
రాజయోగీంద్ర! లక్ష్మ్మనా ♦ రాయణార్య! ౯౨
సీ॥ ప్రతి దినంబును కర్మ ♦ తతి యందు దేలుచు
గాసిఁ జెందుట మహా ♦ మోసమంచుఁ
జింతలోఁ బడి నిత్య ♦ మింతికై దుఃఖించి
చచ్చిపోవుట మహా ♦ తుచ్ఛమంచు
వ్యర్థమౌ కార్యముల్ ♦ సార్థకంబుగ నెంచి
చక్కఁ జేయుట మహా ♦ దుఃఖమంచు
సృష్టిపై వస్తువుల్ ♦ దుష్ట భోజ్యంబుగాఁ
జేసి మ్రింగుట మహా ♦ దోషమంచు
గీ॥ సర్వమోహంబులను వీడి ♦ సన్యసించి
కష్టతరమైన బ్రహ్మాండ ♦ సృష్టిఁ దెలిసి
స్థిరముఁ గాంచిన పురుషుఁడే ♦ పరమగురుఁడు
రాజయోగీంద్ర! లక్ష్మ్మనా ♦ రాయణార్య! ౯౩

సీ॥ నిద్రలో భద్రించు ♦ నిజముగా నెరిఁగితే
మాయ విద్యలు నేర్చి ♦ మసలనేల?
తనువులో బంగారు ♦ ఘనయోగ మెరిఁగితే
నితర సువర్ణంబు ♦ వెతుకనేల?
ఆధారమున వాయు ♦ సాధనం బెరిఁగితే
నాఁడువాండ్రను జేరి ♦ వేఁడనేల?
జిహ్వాగ్ర చాంచల్య ♦ సంహార మెరిఁగితే
ఘోరమౌ రుచులెల్లఁ ♦ గోరనేల?
గీ॥ కల్ల సన్న్యాస వృత్తిచే ♦ గాసిఁజెంది
మతులు జెడిపోయి భ్రష్టులై ♦ మమతఁగాంచు
మానవుల కెట్లు పిండాండ ♦ మహిమదెలియు?
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౬౮

సీ॥ తనువులోపలఁ దప్పు ♦ దాచి యుంచినఁగాని
నడివీధిలో నిల్చి ♦ నవ్వుచుండు
బట్టచాటున సిగ్గుఁ ♦ బెట్టి యుంచినఁగాని
బైట లోకుల కండ్లఁ ♦ బడుచునుండు
మదిలో రహస్యంబు ♦ మరుఁగు పర్చినఁగాని
యింటిపైనుండి చా ♦ టించుచుండు
ఘటములో రోగముల్ ♦ గప్పిపుచ్చినఁగాని
మంచ మెక్కించి వా ♦ దించుచుండు
గీ॥ జగతిపై నెల్లపనులిట్లు ♦ జరుగుచుండ
మరుఁగుఁ జేయుట మనుజుని ♦ తరముగాదు
కాన జ్ఞానంబు సమకూర్పఁ ♦ బూనవలయు
రాజయోగీంద్ర! లక్ష్మణా ♦ రాయణార్య! ౬౯

సీ॥ అతి హేయమును గూడ ♦ నతి శుభ్రమనిపించు
నది యాశమూలమా ♦ నవసరంబె
అతి కష్టమును గూడ ♦ నతిసౌఖ్యమనిపించు
నది యాశమూలమా ♦ నవసరంబె
అతి ఘోరమును గూడ ♦ నతిధర్మమనిపించు
నది యాశమూలమా ♦ నవసరంబె
అతి నీచమును గూడ ♦ నతి ఘనంబనిపించు
నది యాశమూలమా ♦ నవసరంబె
గీ॥ అఖిల నీతి విశారదు ♦ నైనఁగాని
పరమ నిర్భాగ్యుఁడైన దు ♦ ర్చరితు జేర్చి
స్తవముఁ జేయించునదిగూడ ♦ నవసరంబె
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౯౬

సీ॥ పూర్వ కవీశ్వరుల్ ♦ పూర్తిఁ జేసిన కావ్య
నిచయంబులను వదా ♦ నిందఁ జేసి
వెనుకటి శబ్దముల్ ♦ వెదకి బూతు లటంచు
దిద్ది భావములెల్ల ♦ రద్దుఁ జేసి
సకల లక్షణశాస్త్ర ♦ సారంబుగల యాది
కవి చరిత్రములట్టె ♦ గాసిఁ జేసి
ఘనపురాణములెల్లఁ ♦ గల్పితంబుగ నెంచి
మదికిఁ దోఁచినరీతి ♦ మార్పుఁ జేసి
గీ॥ సరసమగు వాక్యములుకొన్ని ♦ సంగ్రహించి
ధరణిపై వడ్డ దిడ్డ గ్రం ♦ థము లొనర్చు
వట్టిమూఢులు కవులైరి ♦ తుట్టతుదకు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౯౭

సీ॥ సూర్య చంద్రులు మాయ ♦ సృష్టిసర్వము మాయ
ధన ధాన్యములు మాయ ♦ తనువుమాయ
అఖిల కర్మలు మాయ ♦ యుపనీశ్వరులు మాయ
యుద్యోగములు మాయ ♦ విద్య మాయ
తల్లిదండ్రులు మాయ ♦ తగులాటములు మాయ
పనులన్నియును మాయ ♦ ఫలము మాయ
సర్వజీవులు మాయ ♦ సంసార మతిమాయ
పతిసుఖంబులు మాయ ♦ గతులు మాయ
గీ॥ దృశ్యకార్యంబు లన్నియు ♦ దుఃఖమగుచు
మాయగాఁ బోవు సంగతి ♦ మరచిపోవు
మానవుల జన్మ మతిమాయ ♦ మాయ మాయ
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౯౮
సీ॥ ప్లేగు మహావ్యాధి ♦ బాగుగా జగతియం
దూళ్లు కొన్నిఁటి మొత్త ♦ మూడ్చుచుండె
కలరా మశూచి కం ♦ బులు చాల వ్యాపించి
నరులఁ గొందరి నష్ట ♦ పరుచు చుండె
సుఖరోగములు పెక్కు ♦ రకములై కాన్పించి
పడుచు వాండ్రను నేల ♦ కడఁచు చుండె
ఇఁ ఫ్లుయంజా జ్వరం ♦ బింటింట వర్తించి
పిన్న పెద్దల మృత్యు ♦ వెన్నుచుండె
గీ॥ నక్కటా లెక్కలేనియీ ♦ యధికమైన
రోగముల కాదిఁ దెలియరీ ♦ భోగపరులు
తుచ్ఛ సుఖముల కాశించి ♦ మెచ్చుకొనుచు
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౯౯

సీ॥ ఘోరమౌ వ్యాధిచే ♦ కూరి ధీరంబైన
తనుశక్తిఁ ద్రుంచి ♦ పైకొనక ముందె
వైద్యులందరుఁ జేరి ♦ వర్ణింపుచును వేయు
చెడు విషంబులు నోటఁ ♦ బడక ముందె
బంధుమిత్రులు గొప్ప ♦ బాధఁజెందెదు తన్నుఁ
గని విచారించెదు ♦ గతికి ముందె
ఆలి యాధారంబు ♦ లడిగి యేడ్చెదు పెద్ద
గల్లంతు లింటిలోఁ ♦ గాక ముందె
పొరుగువారలు వచ్చి ♦ పోవునం చూహించి
మూతిఁద్రిప్పెదు భావ ♦ ములకుముందె
మంచి చెడ్డలుఁ జూడు ♦ మంచు విప్రులు చెప్ప
తులసి తీర్థఁపు కోరి ♦ కలకు ముందె
కాళ్లు పైకెగలాగి ♦ నాళ్లు గుండెకుఁజేరి
కంఠ సంకుచితంబుఁ ♦ గనక ముందె
పలువురు యోజించి ♦ పంచఁ బెట్టఁగ నవ్వి
జగతి సర్వము వీడి ♦ చనక ముందె
పీనుగంచును జనుల్ ♦ భీతిఁజెందుచుఁ జూడఁ
గడఁగి బాధలుచాలఁ ♦ బడక ముందె
గీ॥ యీషణత్రియ దోష వి ♦ నాశమొంద
సద్గురునిఁజేరి ముక్తికై ♦ సంభ్రమించి
నిరత మాత్మావలోక సం ♦ భరితుఁడగుచు
గతినిఁ బరికించు నతని కీ ♦ వెతలు గలవె?
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౧౦౦

సీ॥ ఆంధ్రభాషను రసం ♦ బధికంబు లేదంచుఁ
దలఁచి వీడక మహా ♦ తథ్యమైన
పంచభూతములచేఁ ♦ బరగు నీ ఘన సృష్టి
పరిశీలనమువల్ల ♦ దొరకినట్టి
దృశ్యార్థములు పెట్టి ♦ దృష్టాంతముగ రాజ
యోగంబునం దను ♦ రాగ మమర
సీసపద్యములుగాఁ ♦ జేసి కృష్ణంరాజు
తెలియఁజేసిన యోగ ♦ ఫలితములను
గీ॥ గాంచు పరమార్థజ్ఞాన సం ♦ కలితులైన
పుణ్యపురుషుల స్తవరత్న ♦ గణ్యమెల్ల
నవధరింపుము దయఁగల్గి ♦ యాదరముగ
రాజయోగీంద్ర! లక్ష్మినా ♦ రాయణార్య! ౧౦౧

గద్య

ఇది శ్రీలక్ష్మినారాయణ యోగీశ్వర గురుకరుణా కటాక్ష
నిరీక్షణ సంలబ్ధ హఠయోగసామ్రాజ్య ధురంధ
రాపస్తంబసూత్ర వసిష్ఠసగోత్ర పవిత్ర క్షత్రియ
వంశోద్భవాయుర్వేద సుధానిధి పొత్తూరి
కృష్ణంరాజయోగి ప్రణీతంబైన
తత్త్వలక్ష్యార్ణవము నందు
ప్రథమోద్దేశము.

శ్రీ మదస్మద్గురు పరబ్రహ్మార్పణమస్తు.

ఓమ్

శ్రీ గురుభ్యోనమః

తత్త్వలక్ష్యార్ణవము.

ద్వితీయోద్దేశము.

శ్రీయుత రాజయోగ హఠ ।
సిద్ధులొనర్చు మనోదృఢత్వముఁ
వాయు పరిశ్రమంబెరిగి ।
వర్తిలు సద్గురు దత్తమైన యా
దాయము పెంపుఁగాంచు ఘన ।
ధర్మనిరూఢియుఁ గల్గి ధాత్రిలో
మాయను గెల్చునట్టి మతి ।
మారయరాదటె! వెర్రిజీవమా! ౧

ఉ॥ ఆదిని నొక్కటౌచుఁ గన ♦
నందులో మూఁడును మూఁడు మూఁడునై
మీఁదట నారు నైదు మరి ♦
మేలగు నైదుతో నిర్వదైదునై
బోధ నెరుంగు మానవులఁ ♦
బొందినయోగ మహావిభూతియై
సాధు జనానుకూల మగు ♦
సారమెరుంగుము వెర్రిజీవమా! ౨

ఉ॥ సృష్టిని సర్వజీవులకు ♦
సూర్య సుధాకరు లిర్వురుండఁగా
నష్టము చర్చఁజేయఁగ వి ♦
నాశ మనేక విధంబులై తగఁ
గష్టఁపు దేహయంత్రమున ♦
గాలము పోవుట హంససూత్రమే
స్పష్టముఁ జేయుచుండెను వి ♦
చారణ సల్పుము వెర్రిజీవమా! 3

ఉ॥ తూటులు తొమ్మిదింటికినిఁ ♦
ద్రుష్వ వదల్చుచు నింద్రియాది జం
ఝాటము తోడ సూక్ష్మమగు ♦
చర్మసమన్విత చాటవెంబడిన్
వాటముఁగల్గి నిత్యమును ♦
వర్తన సల్పుచు దేహ యంత్రమున్
ఘాటిగఁ బెంచి త్రుంచు ఘన ♦
తత్త్వ మెరుంగుము తుచ్ఛజీవమా! ౪

ఉ॥ తొమ్మిది రంధ్రముఁ ల్గలిగి ♦
తోలును మాంస ములాదియు_క్తమౌ
నెమ్ములగూటి కందమున ♦
కెన్నియొ వస్తువులుంచి నిత్య మం
నమ్మికచే నసత్యనట ♦
నంబొనరించి విశేషచింతతో
నిమ్మహి సంతయున్నదలి ♦
యేగు టెరుంగవు; వెర్రిజీవమా! ౫

ఉ॥ ఆసన ముద్ర యోగముల ♦
నాదర మొప్పగ నభ్యసించి సం
తోషముఁ గల్గుమానసము ♦
తోడ మెలంగు శరీరజన్యమౌ
దోషముఁ దుంచఁ జప్పిడిని ♦
దొల్లిటిరీతి భుజింపుచు న్మహా
మోసపు గండముం గడచి ♦
మోదముఁ గాంచవె! మాయజీవమా! ౬

చ॥ ఘనమగు స్వర్ణరత్నములు ♦
గల్గిన దేహమటుంచి తుచ్ఛమౌ
కనకముఁగోరి నిత్య మతి ♦
కష్టముఁగాంచుచు నింద్రియాదులం
మనమునకంటఁగట్టి యభి ♦
మానముదుంచి చరించి నీల్గు నీ
పనితర మిట్టులుండె నదు ♦
పాయ మెరుంగని వెర్రిజీవమా! ౭

ఉ॥ విత్తముఁ జేర్చనెంచి బహు ♦
వింతగు కార్యములెల్లఁ జేయుచున్
చిత్తమునందు నిత్యమతి ♦
చిక్కులఁ బొందుచు దుఃఖవంతమౌ
పెత్తనమాచరించి తగు ♦
పేరు గణింపఁగనెంచి న్యాయమౌ
నుత్తమ మార్గమున్ మరచి ♦
యూరకె పోకు వివేకజీవమా! ౮

ఉ॥ పుట్టినతోడనే నరుఁడు ♦
పూర్తిగ వేదముల నేర్చుఁ బ్రేమచే
చుట్టు ననేకులుండఁగను ♦
చూడక చక్కని విద్యనేర్చు పై
మట్టు నెఱుంగలేక మఱి ♦
మాలిన రీతిగ నవ్వు నేర్చు నీ
పుట్టు గుణత్రయంబునకుఁ ♦
బొందదు సద్గురుబోధ జీవమా! ౯

చ॥ ఎనుబదినాల్గులక్షలని ♦
యెంచిన జీవమహార్ణవంబునన్
మనుజుఁడె యగ్రజన్ముఁడని ♦
మాటల శక్తిఁ దలంచిచూచి నీ
మనమునఁ జింతఁ జేసి యను ♦
మానముఁ జెందక యద్వితీయమౌ
ఘనమగు బ్రహ్మతేజమును ♦
గాంచి సుఖించు వివేకజీవమా! ౧౦

ఉ॥ మాంసము నెన్నఁడైనఁ దిన ♦
మానసమందుఁ దలంపుఁ గల్గినన్
సంశయమెల్లమాని యతి ♦
సాహసవృత్తిని స్వాంతదేహమం
దాశఁ గోలందిఁ గోసి యుద ♦
యుండఁగఁ వండి కుటుంబమెల్ల సం
తోషముతోడఁ దిన్నపుడు ♦
తోఁచును హింసఫలంబు జీవమా! ౧౧

ఉ॥ కంటక మల్పమైనఁ దన ♦
కాలికినాటిన బాధకోర్వలే
కింటికిఁబోయి మొఱలిడి ♦
యేడ్చి విషాదముఁ జెందువాఁడు తా
కంఠము ద్రుంచి చావి కుతు ♦
కంబుగఁ బ్రాణుల మాంసఖండముల్
వంటలుచేయుచున్ మనసు ♦
వచ్చినరీతి భుజించి జీవులం
దంటెను గాఢవేదనల ♦
నారయలే డశనాభిలాషియై. ౧౨

ఉ॥ తప్పని సత్యమౌ ప్రకృతి ♦
తత్త్వమెఱుంగక స్వేచ్ఛమైన యీ
పప్పులు దుంపలు న్మఱియుఁ ♦
బండ్లును గాయలు సాకులాదిగాఁ
జప్పిడి యంచు నెంచి తినఁ ♦
జాలక దుష్టరుచుల్ మరింగి యుం

రొప్పదటంచు నార్యులతి ♦
తాలోచనఁజేసి వచింప మానలే
కప్పని వృద్ధిఁజేయ మది ♦
కాదరమొప్పఁగ మానస భక్తికై
తిప్పలుఁ బొంది భూతములఁ ♦
దీరని బాధలుఁ బెట్టు దుష్టు లీ
తప్పులెరింగి యాత్మపర ♦
తత్త్వముఁ గాంచి తరించు టెట్లొకో! ౧౮

ఉ॥ మానవ నిర్మితంబులగు ♦
నైల పదార్థములన్ భుజింప కిం
పైన ఫలాదు లాత్మహిత ♦
పథ్యములౌఁ గాని ముక్తికై మనో
హానిఁ దొలంగ దేహమున ♦
హింస నెరింగి స్థిరంబుఁ జేసినన్
మానవె? దుర్గుణంబు లను ♦
మానవ మింకేల? వివేక జీవమా! ౧౯

ఉ॥ సద్గురుమూర్తిపైఁ గలుగు ♦
సంశయమూరోగ మడంచి భక్తిచే
సద్గతిఁగోరి శిష్యుఁడతి ♦
సంతసమొప్పఁగ సేవనల్పి యీ
గద్గద భేదవాదముల ♦
గందరగోళ సముద్రి మీఁదినన్
సద్గుణ వృద్ధిఁగల్గి స్థిర ♦
సౌఖ్యముఁ గాంచు మహావిలాసుఁడై. ౨౦

చ॥ ధనముగడించి యుంచుటకు ♦
ధారుణియెల్ల మహాపవిత్రులౌ
మనుజులకై సృజించెను బర ♦
మాత్ముఁడటంచుఁ దలంచు మోసమా
తనువు ధరించి నిత్యమును ♦
దుష్కృత్యానర్చి భరింతు మానవుల్
ఘనమగు చిత్తవ్యయావమును ♦
గాంచి సహించి లభించు టెట్లొకో! ౨౧

ఉ॥ వేషముఁజూచి మూఢులతి ♦
వేడుకఁజెంది నుతింప సాధుసం
భాషణఁజేయుచున్ దురిత ♦
భావము మానసమందుఁ గల్గి సం
తోషముఁ గాల్చివేయుమని ♦
తో నిరతంబుఁ జరించి మాయచే
భూషితులౌ నరాధముల ♦
భూటకముల్ వినఁబోకె జీవమా! ౨౨

ఉ॥ చెడ్డనరుల్ ఘనంబులని ♦
చెప్పెదు సాధుమిత్రాయి లాదిగా
నడ్డములేక మ్రింగి యవధి ♦
కంబగు రోగములన్ సృజించి యా
గడ్డగు బాధయందుఁ బడి ♦
గందరగోళముఁ జేసి యేడ్చుచున్
బిడ్డల కంటఁగట్టి గతి భిన్న ♦
మొనర్చి హరింతు రక్కటా! ౨౩

చ॥ అభయ మొసంగు గ్రంథముల ♦
కర్థ మెఱుంగుదు మంచు మానవుల్
సభ లొనరించి యిష్టమగు ♦
సంగతులన్నియుఁ జర్చఁజేసి యా
విభవముచేఁ బ్రమత్తులయి ♦
విత్తముఁ జేర్చి హరించుచు న్మహా
శుభ మిడు దేహయంత్రమును ♦
నున్న యొనర్తు రిదేమి పాపమో! ౨౪

ఉ॥ ఆకుల నెప్పుడుం దినుచు ♦
నాయువు లెన్నగ నుంచవచ్చు బల్
భీకరమైన సింహముల ♦
బిడ్డలరీతి నొనర్పవచ్చు నీ
లోకుల నందఱిం దనకు ♦
లోఁబడఁ జేయఁగవచ్చుఁ గాని పల్
పోకలుఁ బోవు మానసముఁ ♦
బొందికఁ జేయ నసాధ్యమేరికిన్. ౨౫

ఉ॥ వాటముగల్గు గుబ్బలును ♦
వాసినిఁ గాంచు ముఖారవిందముం
మాటలలో పసందుగని ♦
మానినియందు మహానురాగుఁడై
కూటమిఁ గోరి చిత్తమను ♦
కూలముఁ జెంద నుతించి నిత్యముం
బోటివశంబుఁ జొచ్చి పర ♦
భోగముఁ బాయు నరుండు మూఢుఁడై. ౨౬

ఉ॥ యోగము చెల్లఁజేసి పర ♦
యోచనలన్నియు భిన్నపర్చి యీ
భోగములెల్లఁ ద్రుంచి తను ♦
పొందిక మంటనుగల్పి కామమున్
రాగముతోడ మోహమును ♦
రమ్యతరంబుగఁ జేర్చి ఘోరమౌ
రోగములన్ సృజించు భగ ♦
రూషి నెఱుంగుట సాధ్యమా! భువిన్. ౨౭

మ॥ పరలోకంబునకేగువేళ మదిలోఁ ♦
బల్మారు వేధించు నీ
పురదారాదులఁగాంచి మోసకరమౌ ♦
పుత్రార్థ విభ్రాంతిచే
స్థిరభోగంబు గతింపఁజేయుటకునై ♦
చీకాకు గానేల నే
త్వరలో సద్గురుఁజేరి ముక్తిగనవే ♦
తత్త్వార్థివై జీవమా! ౨౮

శా॥ సారంబై పరిశుద్ధమై యచలమై ♦
సద్రూపమై ముక్తికా
ధారంబై కడుమోదమై ఫలితమై ♦
ధర్మార్థమై దివ్య శృం
గారంబౌ గురుమూర్తివంతమెదలో ♦
గన్పట్టి యోంకారమున్
జేరంగల్గు మహావిభూతికొరకై ♦
చింతింపవే! జీవమా! ౨౯

శా॥ ఆధారంబును జక్కఁ జేసి ఘనమౌ ♦
సత్యాశ ఖండించి బల్
మోదంబందఁగలేకఁ బుణ్యమివచే ♦
మోహాది సంసర్గతో
వేదాంతంబును రోసి యోగజపముల్ ♦
విభ్రాంతులై జేయుచున్
బాధం జెందుచుఁ గూలుచుంటి రిల సం ♦
బంధాత్ములౌ మానవుల్. 30

ఉత్సా॥ సూర్యకాంతిఁ బడకముందు ♦ శుద్ధమైన నీటియం
దార్యమలేముఁబూని స్నాన ♦ మాచరింపుచు న్మహో
వీర్యవంతమైన యోగ ♦ విద్య సిద్ధిఁగాంచి నీ
ధైర్యశక్తివల్ల మాయ ♦ దాటి చూడు! జీవమా! 3౧

ఉత్సా॥ మానసమును శుద్ధపరచి ♦ మాయ దెలియనేర కీ
మేనుశాశ్వతంబటంచు ♦ మెచ్చి పాడువృత్తులన్
మానలేక చేసి కాల ♦ మహిమవల్ల భూమిపై
హానిఁజెంది బోర్లఁబడక ♦ పోయిఁగనవె! జీవమా! 3౨

ఉత్సా॥ మాయబాటఁబట్టి తప్పు ♦ మాటలాడి నిత్యమున్
జేయరాని కార్యములను ♦ జేసి బాధఁ గాంచి నీ
న్యాయతత్త్వమెరిఁగిచూచు ♦ నేర్పులేని మానవుల్
కాయశుద్ధిఁ జేసి ముక్తిఁ ♦ గాంచుటెట్లు? జీవమా! 33

మత్తకోకిల॥ తమల పాకులయందు గన్పడు ♦
తప్పుఁగానక తుచ్ఛమౌ
మమతపైఁబడి మొత్తుచుండఁగ ♦
మానఁజాలక భూమియం

దశరథ గారవమునఁ దీరని ◆
యాశఁ జెంది ముదంబుచే
నెమరు చేయుచు సత్యవంతుల ◆
నిందఁ జేయకె! చిత్రమా! ౩౪

మత్తకోకిల॥ ఆకులందిన కొంటనే యుద ◆
ముంది భూటగునట్టి తం
బోకుఁ బోకలు సున్నపూదిగ ◆
నంటరానివి చేర్చి బల్
షోకుగాఁ దిని పక్కరించుచు ◆
సొంతకర్మము దూరమౌ
మూకలో బసఁ బోక యుండటె ◆
తుప్పఁ జూడవె! చిత్రమా! ౩౫

ఆ॥వె॥ సత్త్వవర్తనంబు ◆ సలుపనేరక సదా
వాక్ప్రసిద్ధికొరకు ◆ వాగుచుండు
నట్టివారి కెట్టు ◆ లభ్యమగు చేహా
శోధఁ జేయు వాయు ◆ సాధనంబు. ౩౬

ఆ॥వె॥ తత్త్వశోధఁ జేరు ◆ దలఁచి సద్గురు చెంత
కేగి యాత్మ సత్య ◆ మెఱుఁగవలెను
గాని మాటలెట్లు ◆ ఘటశుద్ధిఁ గావించు
న్యాయమరసి చూడుమా? ◆ మాయ మనస! ౩౭

ఆ॥వె॥ నోటివల్ల పల్ల ◆ కోటి యోగమునందు
నాటఁ జూపు కొలువు ◆ దాటఁ బెట్టి
రాటుబొంది బొంది ◆ చేటుఁ జెందక సదా
దాటు మాయ మాయ ◆ దారితునన! ౩౮

తే॥ గీ॥ సూర్యచంద్రుల గుర్తించి ♦ సూక్ష్మమైన
బాటఁ గనిపెట్టి యానంద ♦ భాగ్యమునఁగు
వాయువద్దానిలోఁ జేరు ♦ బాటమెఱఁగి
సాధకముఁజేసి చూడవే? ♦ చావు మనస! ౩౯

తే॥గీ॥ సంశయమడంచు హఠవిద్య ♦ సంగ్రహించి
సత్త్వగుణ శక్తిఁజేపట్టి ♦ సంచరించి
యచలపరిపూర్ణభావము ♦ దంటఁగాంచి
మూఁటి నెడఁబాసి యుండుటే! ♦ ముక్తి మనస! ౪౦

తే॥గీ॥ బూటకఁపు వేషములు వేసి ♦ భూమియందు
సిద్ధపురుషులమని చెప్పి ♦ సిగ్గులేక
కృత్రిమంబైన గంజాయి ♦ పత్రి పీల్చి
పదరుబోతుల జేరకే! ♦ విధవ మనస! ౪౧

తే॥ గీ॥ మాయఁ గవలేక సంసార ♦ మహిమవలన
మనసులోఁగల్గు దుఃఖముల్ ♦ మాటుపరచి
పైకి సంతోషమున్నట్లు ♦ పను లొనర్చి
వెతలఁబడుచుంటి వెందుకే? ♦ వెర్రిమనస! ౪౨

తే॥ గీ॥ మూఢకర్మాభిలాషులై ♦ ముచ్చటఁబడి
ఘోరకార్యంబు లవనిపైఁ ♦ గోరికమరఁ
జేసి మానవధర్మముల్ ♦ చెరిపి చచ్చు
పరమ నిర్భాగ్యులను జేరఁ ♦ బడకె మనస! ౪౩

తే॥ గీ॥ అవనిపై మాయకర్మలం ♦ దంటి భుక్తి
మార్చి యజ్ఞానసంజాత ♦ మహిమవలన
నిజముభేదించి మూఁటిచే ♦ సిల్గి చెడక
బ్రతుకు సరిజేసి చూడవే ♦ భ్రష్టుమనస! ౪౪

తే॥ గీ॥ స్థూలదేహ ప్రభావంబు ♦ సున్నఁజుట్టి
సూక్ష్మ కారణములశక్తిఁ ♦ జూరఁగొనుట
ముఖ్యమని చెప్పివాదించు ♦ మూఢులవని
వ్యర్థులైపోవు టెరుఁగవే! ♦ వెర్రిమనస! ౪౫

తే॥ గీ॥ కండ్లతో కర్మ ఫలితముల్ ♦ గనుచుభుక్తి
తప్పఁగనలేక దుర్మార్గ ♦ మొప్పితిరిగి
సత్యమెడఁబాసి బాధతోఁ ♦ జచ్చునట్టి
మానవుల చెంతఁ జేరకే! మాయమనస! ౪౬

తే॥ గీ॥ సకలవిధ కష్టములుఁ బెట్టి ♦ చంపునట్టి
తుచ్ఛసంసారమునఁ జేరి ♦ త్రుళ్లిపడక
సృష్టిశోధించుటకు యోగ ♦ దృష్టినిచ్చు
మౌనముద్ర ధరింపవే! మాయమనస! ౪౭

తే॥ గీ॥ అతిపరాక్రమ చర్యలం ♦ దంటి పేరు
వడసి మితిలేని యిడుములఁ ♦ బడుటకంటె
శాంతమమరించి మదియందుఁ ♦ జింతఁబాసి
సుస్థిరము గాంచుటే! మహా ♦ సుఖము మనస! ౪౮

తే॥ గీ॥ ఘటమునం దింద్రియంబులఁ ♦ గట్టిపెట్టి
పంచభూతాంశలందులోఁ ♦ బదిలపరచి
నిజము శోధించు ధైర్యంబు ♦ నిలుపలేక
మండిపడుచుంటి వెందుకే? ♦ మొండిమనస! ౪౯

తే॥ గీ॥ భూతకాలంబు మాయచే ♦ బూడిదయ్యె
వర్తమానంబు గతకాల ♦ వరుసఁబూనె
భావికాలంబదే రీతి ♦ ఫలముగాన
మోసపడి సంతసించకే! ♦ మొండిమనస! ౫౦

తే॥ గీ॥ యోగమార్గించి కలుషమం ♦ యోగ మడంచి
సృష్టిశోధించి యాత్మనం ♦ తుష్టిగాంచి
పరమహంస స్వరూపుడై ♦ బరగు సాధు
మానవునిఁ జేరి చూడవే ♦ మాయ మనస! ౫౧

తే॥ గీ॥ సామంజేయుటకై సదా ♦ సాహసించు
మోటుమానవులను జేరి ♦ మోదమంది
హంస చలనంబు గొల్పించి ♦ హానిఁ గనక
సృష్టిగుర్తించి చూడవే! ♦ దుష్టమనస! ౫౨

తే॥ గీ॥ జగతిపైఁ గాలగతివల్ల ♦ జరుగుచుండు
హానిఁ దొలగింతుమని చెప్పి ♦ శనిలోని
మంత్రములు వాగి సర్వదా ♦ మాయఁజేయు
పలుగు మనుజాలఁ గూడకే ♦ పాడుమనస ! ౫౩

తే॥ గీ॥ విహిత గురువర్యుఁడధ్యాత్మ ♦ విద్యలోని
మొదటకఁజూపించి శిష్యుని ♦ కరవుదీర
సచ్చిదానంద భాగ్యంబొ ♦ సంగనేని
జన్మ రాహిత్యమగుట ని ♦ జంబు మనస! ౫౪

తే॥ గీ॥ ఆదిఁ గనిపెట్టి సంసార ♦ బాధ నెట్టి
యనుభవానంద మాత్మరూపం ♦ బంటఁ గట్టి
నిర్వికల్ప సమాధిలో ♦ నిలుచునట్టి
గురు స్వరూపంబు గుర్తించి ♦ తిరుగు మనస! ౫౫

తే॥ గీ॥ మాయను మాడును శోధించి ♦ మదముఁగాంచి
యారు ఖండించి ద్వైతింటి ♦ కాదిఁదెలిసి
యేకమై పోవు సుజ్ఞాన ♦ మొరుకఁజేయు
నట్టి సద్గురు పాదముల్ ♦ బట్టు మనస! ౫౬

తే॥ గీ॥ యోగ్యమౌ సంతతానంద ♦ భాగ్యమగుచుఁ
బరమ సౌఖ్యస్వరూపమై ♦ పరగు ప్రణవ
నాదమాలించి గుర్తించి ♦ మోదమంది
యది విచారించి చూడవే? ♦ యోయిమనస! ౫౭

తే॥ గీ॥ చిరతరాభ్యాస వృత్తి నే ♦ మరక నరులు
సాధ్యమైనట్టి జప్యానే ♦ చంపలేరు
కఠినతరమౌచు నొకరీతిఁ ♦ గట్టియుంచ
వీలుగానట్టి త్రిగుణముల ♦ వీడుటెట్లు? ౫౮

తే॥ గీ॥ జ్ఞానమెఱుఁగని యతికష్ట ♦ మానవుండు
బాల్య యౌవన కౌమార ♦ మూల్యమెల్ల
నాటలను గాంతసుఖముల ♦ నధికలోభ
ములను నరపుచ్చి వృద్ధాప్య ♦ మును మిగుల్చు
హేతువెఱుఁగక చావంగ ♦ భీతిలమున. ౫౯

తే॥ గీ॥ అవనిపై సత్ప్రవర్తనం బాచరించి
ముదముగనఁ జాల కత్యాశ ♦ మూలమైన
మాయచే దుఃఖపడి చచ్చు ♦ మానవులకు
ఘనతరాత్మానుభవసిద్ధి ♦ గలుగు టెట్లు? ౬౦

తే॥ గీ॥ సత్యమునుబట్టి జగతిపై ♦ సంచరించు
మనుజవర్యుండు ధీశక్తి ♦ మహిమవలన
నిర్భయముఁగల్గి స్థిరమైన ♦ నిద్రఁదెలిసి
ముక్తిఁగాంచును సంగ వి ♦ రక్తుఁడగుచు. ౬౧

తే॥ గీ॥ కాలచక్రంబు గుర్తించు ♦ వీలుఁగాంచి
పంచభూతంబులనుబట్టి ♦ పనులొనర్చి

మోక్ష సామ్రాజ్యమునఁ జేరు ♦ దీక్షఁ బూని
సం[illegible]వా! చిత్తమా! ♦ చావుఁ దెలిసి. ౬౨

క॥ ప్రేమించిన సద్గురువరు
నామంబును మానసమున ♦ నాటించిన వాఁ
డీమానవ జన్మములోఁ
గామించినఁ బొందరాని ♦ కార్యముఁగలదే! ౬౩

క॥ చిత్తముపై పంచేంద్రియ
పెత్తనమిడి యమితమైన ♦ పెనుబాధల కా
యుత్తపడి సంచరించెడు
మత్తుండెటు రాజయోగ ♦ మర్మమెరుంగున్? ౬౪

క॥ దారపుత్రాదులను దన
వారని భ్రమియించి వారి ♦ వలపుల లోనై
భారముఁ బూనిన ♦ మనుజుఁడు
యూరకె చెడి చచ్చిపోవు ♦ నుర్వీస్థలిపై. ౬౫

క॥ మానవజన్మమునందు ని
దానముఁ గనలేక ఘోర ♦ తర కార్యములన్
బూనికతో నొనరించెడు
దీనులకిల సంతసించు ♦ దినములు గలవే! ౬౬

క॥ సతి సుత హిత బంధముచే
వెతఁజెంది హరించు తుచ్ఛ ♦ వేడుకలకై న
మ్మతిఁ బూని బ్రతికి క్షితిపై
చతికిలఁబడు నరుఁడిఁకెట్లు ♦ సత్యముగాంచున్? ౬౭

క॥ రసవంతమంచు పతిసా
హసులై పనిఁబూని ప్రాణ ♦ హానికి లోనై

మసలుచు మనుజులు తెగదిను
పశుఫలితము కంటె ఘోర ♦ పాపముఁ గలదే! ౬౮

క॥ యోగుల కబ్బెడు శాశ్వత
భోగములను గవక దుష్ట ♦ భోజనములనే
బాగనుకొని చేయుచుఁ దెగ
వాగెడు మానవుల కెట్లు ♦ వాంఛ లడంగున్? ౬౯

క॥ ఘనతరమగు హఠయోగం
బునఁ గల జలసాధనమును ♦ పూనిక తోడన్
గనుఁగొనఁదలఁచిన సజ్జను
లనుదిన మాహార ధర్మ్మ ♦ మరయఁగ వలయున్. ౭౦

క॥ అంబు చరిత్రం బెరుఁగక
దంభముతోఁ బ్రాణవాయు ♦ ధారణమున కా
రంభముఁ జేసెడు మనుజులు
కుంభకమును గానలేక ♦ కూలుదు రవనిన్. ౭౧

క॥ మలఁ బలఁ యుతులగు నరు లిల
జలసాధన మహిమవలనఁ ♦ జక్కని స్థిరమౌ
బలమేర్పడి బ్రతికిన యా
వల కుంభకయోగ మనుభ ♦ వముఁ జేయఁదగున్. ౭౨

క॥ ఉదకపు గుణముకు వెరువని
విధమరయుచు మనుజ యాశన ♦ వివర మెఱిఁగి స
మ్మదమునఁ దినగల యతులకు
మది కుదురగు నదును దెలిసి ♦ మనుసుఖ మమరున్. ౭౩

క॥ గాత్రఁపుసూత్రముఁ గనకే
శాత్రముతో నమితమైన ♦ యాహారం బీ

ధాత్రినిఁ దెగఁదిన్న ప్రాణవ
మాత్రుల కేలాగు వారు ♦ మర్మము దెలియున్? ౨౪

క॥ మనుజుని రూపము జన్మల
విని కని యున్నాసించంగా ♦ విధమైనపోయెన్
యనయము విషయము భోజన
మును జేసి చరించుచున్న ♦ మూఢాలను చేతన్ ౨౫

క॥ దేహాభిమానముండఁగ
సోహమ్మునను దర్శనంబొఁగి ♦ సుస్థిరమతివై
మోహాదులెల్ల వీడి ప
లాపమ్ముఁ జేసి కాంచు ♦ మచలమ్ము జీవా! ౨౬

క॥ లోకమున దేహముండఁగ
లోకమ్ము దేహపు సక్తి ♦ లోఁ బడియుండన్
వ్యాకులపడి నిరతమ్ము మతి
లేకే ప్పదవేల? బుద్ధి ♦ లేదకో? జీవా! ౨౭

క॥ జ్ఞానేంద్రియ పంచకమును
మానసమందణఁచి పట్టి ♦ మర్దించి తగన్
బూనిక తోఁ జిత్తస్వా
ధీనమ్ముఁ గావించ ముక్తి ♦ తెలియును జీవా! ౨౮

క॥ జలమహిమవలన దేహపు
మలముల వెడలించునట్టి ♦ మార్గం బెద్దలోఁ
గల మానవజన్మంబున
ఫలితము గుర్తించి బాగు ♦ పడుమిక జీవా! ౨౯

క॥ ముందుఁగ సద్గురుకారణ
మంది మహాతత్త్వలక్ష్య ♦ మలవడ ధరపై

బిందువుఁ బిండాండంబున,
బంధించిన ముక్తి బట్ట • బయలగుజీవా! ౮౦

క॥ సింహములారిఁటి మదిలో
సంహారముఁ జేయలేని • సన్న్యాసముతో
విహ్వలమతివై పర్వత
గహ్వరముల కేగి ముక్తిఁ • గనుటెటు? జీవా! ౮౧

క॥ క్షుదాభ్యాసంబులకై
భద్రింబగు దేహయంత్రి • భాగ్యంబిలపై
ఛిద్రముఁ జేయక సద్గురు
ముద్రమరిగి చూడు! సృష్టి • మూలము జీవా! ౮౨

క॥ పిండ బ్రహ్మాండములను
ఖండలితఖండమరఁ జేసి • కూటస్థుండై
పండిన సద్గురువర్యు న
ఖండితముగఁ జేరి ముక్తి • గాంచవె! జీవా! ౮౩

క॥ కాలము దండుగఁ జేయుచు
మేలెరుఁగక చచ్చు దుష్ట • మేళముతో నీ
మూలముఁ దెంపక సద్గురు
పాలిటఁబడి చూడు! జన్మ • ఫలితము జీవా! ౮౪

క॥ తినరాని వస్తువులనే
ఘనమన్నని మ్రింగుదుష్ట • గణములతో నీ
తనువుతఁ బఁనిగల్పింపక
వెనుకటి యానందకర్మ • వెదుక వె! జీవా! ౮౫

క॥ చింతఁబడ నేటికిఁక నీ
మంతనమం దగ్ని నీరు • మన్నరిఁగినచోఁ

జెంతనె యున్నది సర్వము
నంతంబై చూడు! జన్మ ♦ నటనము జీవా! ౭౬

క॥ అపవిత్రంపు రక్తము నీ
యుపయోగ పవిత్రయూహ ♦ లుంచదు మదిలో
నుపమెఱిఁగి హారముచే తను
విపరీతము దాటి సృష్టి ♦ విధి గను జీవా! ౭౭

క॥ ఈక్షితిపై మానవహిత
భక్షణ మొనరించి నీటి ♦ బలమెఱిఁగినచో
శిక్షనె యున్నది మంచి సు
రక్షితమిదుమందుఁ జూడ ♦ రాదఁటె! జీవా! ౭౮

క॥ భూతము లైదిఁటితో నీ
చాతుర్యము లెల్లఁ జూపి ♦ చంచల మతివై
ఘాతలుఁ గూసి హరించక
బూతెఱిఁగి తరించు విద్యఁ ♦ బూనవె మనసా! ౭౯

క॥ మోహములోఁబడి కూలక
దేహము సవరించి దివ్య ♦ తేజాన్వితమౌ
సోహముఁ గనుఁగొని మఱి సం
దేహములను వీడి నిజముఁ ♦ దెలియవె! మనసా! ౮౦

క॥ ఆధారచక్రమాదిని
సాధించి యథార్థమైన ♦ సంగతు లిలపై
బోధింపుచు విహరించెడు
సాధులఁగని పాదపూజ ♦ సలుపవె! మనసా! ౮౧

క॥ పరజన్మములో సద్గురు
వరు ధర్మంబెఱుఁగలేక ♦ వదరెదు మనుజుల్

ధరపై నిరతముగను దు
స్తరమగు సంసారశిక్షఁ ◆ దాటవె! మనసా! ౯౨

క॥ సర్వము స్వాంతంబనుకొని
గర్వించి హరించునట్టి ◆ ఘనవేషంబీ
యుర్వి వయివేసి నీలో
సర్వాత్ముని మరచిపోకు! ◆ సంకరమనసా! ౯౩

క॥ వేళాకోళముగా నీ
కాలము సరిపుచ్చు పాడు ◆ కర్మంబులతోఁ
జాల కృషిఁజేసి మానవ
పోలికఁ జెడఁగొట్టి బాధఁ ◆ బొందకె మనసా! ౯౪

క॥ జగతిని సకలవిషంబులఁ
దగువిధముగ ననువుపరచి ◆ తప్పని పనిగాఁ
దెగఁదిని వెలఁగను జనులకు
భగవంతుని జూడఁ గానఁ ◆ బడుటెటు? మనసా! ౯౫

క॥ ధనమదమున నొడలెరుఁగక
ఘనమనుకొని వికటరుచులు ◆ గల సరకుల నె
ల్లను గలిపి పచన మొనరిచి
తిను మనుజుల చరితమెరిఁగి ◆ తిరుగవె! మనసా! ౯౬

క॥ వేదాంత గ్రంథమ్ముల
నాదరముగఁ జూచు భాగ్య ◆ మబ్బుట కొరకై
సాధులు దయతోనొసగు సు
బోధామృత పానదీక్షఁ ◆ బూనవె! మనసా! ౯౭

క॥ బ్రహ్మోపదేశమై ఘన
బ్రహ్మాండ చరిత్ర మెరిఁగి ◆ బ్రతుకుచు మదిలో

బ్రహ్మంబంటిన వర స్వ
ద్బ్రహ్మణ పూజానురక్తిఁ ♦ బడయవె! మనసా! ౯౮

కం॥ మనసే మూలము జన్మకు
మనసే మూలంబు సకల ♦ మతముల కెల్లన్
మనసే మూలము కర్మకు
మనసే మూలంబు యోగ ♦ మహిమకు జీవా! ౯౯

కం॥ మనసే బ్రహ్మాండంబై
తనరుచుఁ బిండాండమయ్యెఁ ♦ దథ్యం బరయన్
మనసే సకలంబయ్యెను
మనసెఱిఁగి తరించు నిష్ఠ ♦ మరువకు! జీవా! ౧౦౦

కం॥ మంగళమా! సద్గురునకు
మంగళమాత్మస్వరూప ♦ మహితాత్మునకున్
మంగళమా! సర్వమునకు
మంగళమాత్మావలోక ♦ మహిమకు మనసా! ౧౦౧

గద్య

ఇది శ్రీలక్ష్మీనారాయణ యోగీశ్వర గురుకరుణా కటాక్ష
వీక్షణ సంలబ్ధ తారయోగసామ్రాజ్య ధురంధ
రాపస్తంబసూత్ర వసిష్ఠసగోత్ర పవిత్ర క్షత్రియ
వంశోద్భవాయుర్వేద సుధానిధి పొత్తూరి
కృష్ణంరాజయోగి ప్రణీతంబైన
తత్త్వలక్ష్యార్ణవము నందు
ద్వితీయోద్దేశము.

శ్రీ మద్సద్గురు పరబ్రహ్మార్పణమస్తు.

ఓమ్

శ్రీ గురుభ్యోనమః

తత్త్వలక్ష్యార్ణవము.

తృతీయోద్దేశము.

1 తత్త్వము.

శంకరాభరణము—ఆది తాళము.

1 శ్రీభగవంతుని గనుగొనుటకు యీ ♦ లోభమోహ
ములు వీడరయా!॥ నాభియందె బ్రహ్మాండము గనుపెను
లాభమెరిగి వర్తింపరయా? ॥శ్రీ॥
2 హీనమైన సంసార మనే యీ ♦ కానయందు బడనేటి
కయా ?॥ సూనులు భార్యా హితులును దుఃఖము ♦
మానుపలేరని నమ్మరయా ? ॥శ్రీ॥
3 పరుల ప్రేమలో బడిపొర్లుటచే ♦ పరముకు మార్గము
తప్పునయా ?॥ పరులు కామక్రోధ భరితులై కడు ♦

దురితములలో బడుచుంటిరయా? ॥శ్రీ॥

4 భగవంతుని గుర్తించని జన్మము ♦ జగ మందుండిన సెందుకయా?॥ తెగ పెరిగిన యీపాడు దేహమును ♦ తగినరీతిగా మార్చరయా? ॥శ్రీ॥

5 ఇలపై హఠయోగ సాధనము దు ♦ ష్టుల కెన్నడు సిద్ధించదయా?॥ తెలివిగల్గి శ్రీకృష్ణంరాజు ♦ పలుకులు మదిలో నుంచరయా? ॥శ్రీ॥

2 తత్త్వము.

భైరవి—అట తాళము.

1 గురు స్వరూపము గాంచుమా? ॥ సద్గురుబోధ ॥ మరు వక మది నిల్పుమా?॥ వరమునీంద్రులు జ్ఞాన ♦ నిరతులైచూచు శ్రీ ♦ కరమార్గ వేదాంత ♦ పరము సుస్థిరము! శ్రీ॥ గు॥

2 గురు వాక్యములు నమ్ముమా?॥ సద్గురుబోధ॥ మరి మరి శోధింపుమా?॥ పరమగోప్యము పాప ♦ హరము సజ్జనస్తోత్రి ♦ కరము నిత్యానంద ♦ తరము! శ్రీ క రము! శ్రీ ॥గు॥

3 గురు చరణములు బట్టుమా? ॥ సద్గురుబోధ ॥ వరికట్టి గుర్తింపుమా?॥ ధారుణిలో లక్ష్మీ ♦ నారాయణార్య స ♦ ద్గురుని కృష్ణంరాజు ♦ మరిగి సేవించు! శ్రీ॥ గు॥

---

3 తత్త్వము.

మలయమారుతము—ఆది తాళము.

1 మానవ ధర్మము గనుగొన దలచితే ♦ మానసమును

స్థిరపరచ వలెనా॥ మానసమును స్థిరపరచుట కొరకై ♦
హీనకృత్యములు మానవలెనా ॥ మా॥

2 హీన కృత్యములు మానదలంచితె ♦ హింస విడిచి
వర్తించవలెనా॥ హింస విడిచి వర్తించుట కొరకై ♦ సం
సారము వర్జించ వలెనా॥ మా॥

3 సంసారము వర్జించ దలంచితె ♦ సత్యము పరిశోధించ
వలెనా॥ సత్యము పరిశోధించుట కొరకై ♦ సద్గురు
కారణ మందవలెనా ॥ మా॥

4 సద్గురుకారణ మందదలంచితె ♦ సంశయరోగ
మడంచ వలెనా॥ సంశయ రోగమడంచుట కొరకై ♦
సత్సాంగత్య మొనర్చవలెనా॥ మా॥

5 సత్సాంగత్య మొనర్చ దలంచితె ♦ సాత్త్విక భోజన
మరయవలెనా॥ భోజన మరయుట కొరకై కృష్ణం ♦
రాజయోగి పెతమెరుగ వలెనా॥ మా॥

4 తత్త్వము.

భైరవి—ఆదితాళము.

1 గురు చరణము గని గుర్తెఱిఁగి నీ ♦ దురితము బాయవె!
యో మనసా?॥ స్థిరము లేని యీనరజన్మము నీ ♦ పరము
దుర్హించు లుచ్ఛామనసా? ॥గు॥

2 ధ్వంసము తప్పదు సంసారవు సా ♦ రాంశము గను
గొనవే! మనసా?॥ హీనపశు లోనై మాంసము దిని చెడి ♦
మసల బోకు లుచ్ఛామనసా?॥ గు॥

3 భూమియందు స్థిరముగనెవ్వ రుండా ♦ రేమిటి కీలనే
యో మనసా? ॥ కామ క్రోధ లోభ మోహా దుర్గుణ ♦
కర్మవీడు లుంచ్యా మనసా? ॥ గు॥

4 పంచభూతములు పెంచి దేహమును ♦ ప్రపంచిచేయు నే!
యో మనసా!॥ చంచలమున నిది కొంచమైన మది ♦
నుంచవుగదె లుంచ్యాగు మనసా॥ గు॥

5 ధారుణి లక్ష్మీనారాయణ గురు ♦ కారణ మిదిగనవే!
మనసా?॥ సారమంత కృష్ణంరాజును గని ♦ ధార బోసె
దయతో మనసా?॥ గు॥

5. తత్త్వ

ముఖారి — ఆట తాళము.

1 పరమ గోప్యంబౌ! ప ♦ ద్గురు భావ మెఱుగని ♦ పరజన్మ
మేలనే ? మనసా?॥ యిరుమూటి తెగటార్చి ♦ గురు
రాయు మదిజేర్చి ♦ పరము జూడవె? వెర్రిమనసా?॥ప॥

2 మూడు మూడును మూడు ♦ మూడార్లు శోధించి ♦
వేదూకాజూడవే ? మనసా? ॥ కూడు మ్రింగుటకు
యీ ♦ మూడింటి జతజేసి ♦ పాడై పోకే? వెర్రిమనసా?
॥ ప ॥

3 తొడల మధ్యవు తోటి ♦ పదువులో పర్వము ♦ బడి
పోవు టెరుగవే? మనసా? ॥ కడ గాంచలేని యా ♦ సుడి
గుండమున జిక్కి ♦ చెడియేద్వకే? వెర్రిమనసా? ॥ప॥

4 ఇడవా బుద్ధులు మాని ♦ నడిమొదలో నాడు ♦ వడి
నాళ మెఱుగవే? మనసా? ॥ రొదలు పంచక వట్టి ♦ మడి

మంత్రములునమ్మి ♦ యూడిరయాన పడబోకేమనసా ?
॥ వ ॥

5 కూరిమితో లక్ష్మి ♦ నారాయణార్యుని ♦ చేరి సేవిం
పవే? మనసా? ॥ ధారుణిపై శ్రీ పొ ♦ క్తూరి కృష్ణం
రాజు ♦ పోరుచుండెనే? వెరిమనసా? ॥వ॥

---

౬. తత్త్వము.

సావేరి — ఆది తాళము.

1 గతి కొట్టిన తెలియలేక యతి దు ♦ ర్మతి యుతులై
చెడు చుంటిరయా? ॥ సతినిబొంది సుతులనుగని పెం
చుట యతి వెతలని మదినెరుగరయా? ॥ గ ॥

2 మూలమేమి దెలియక చచ్చుటకే ♦ మాలపల్లె ప్రా
ప్తించెనయా? ॥ కోలపెట్టి కూలునాటి కెవ్వరు ♦
మేలు లేశమును జేయరయా? ॥గ॥

3 పాలుమాలి సంసారములో బడి ♦ తూలి కాలిపోనేల
నయా? ॥ ఆలుపిల్ల లానందమునక బడి ♦ కాలము
బోవుట గానరయా? ॥గ॥

3 విధవ తిప్పలివి తుదకెందులకో ♦ మదిలో కుదురుగ
జూడరయా? ॥ హృదయ సదనమును పదిలపరచి
యా♦ సదమల మార్గము గాంచరయా ? ॥గ॥

5 నాదు బిందు కళలంటి మనంబున ♦ భేద వాదములు
వీడకయా?॥ సాధులు కృష్ణంరాజయోగిగని ♦ సారము
పరిశోధించరయా? ॥గ॥

7. తత్త్వము.

బేహాగ — ఆట తాళము.

1 దేహమున కాధారకరమగు ♦ సోహమును గుర్తింపు
వమా? ॥ మోహపాశ వశంబులోబడి ♦ మోసపోకే
జీవమా? ॥దే॥

2 కర్మ జాలము వంటుకొని పర ♦ ధర్మ మేమర బోకు
మా? ॥ నిర్మలంబగు జ్ఞానమునుగని ♦ చర్మబంధము
వీడుమా? ॥దే॥

3 తోలు మాంసంబెముకలునుగల ♦ కీలుబొమ్మది చూడు
మా? ॥ ఆలుబిడ్డల చింతలోబడి ♦ కూలిపోవుట
దాటుమా? ॥దే॥

4 పొట్ట కొరకై రట్టుజెందెదు ♦ వట్టి ఘటమిది నమ్మ
మా? ॥ గుట్టు గనుగొని గురునిపాదము ♦ బట్టి సద్గతి
గాంచుమా? ॥దే॥

5 ఈజగతి పొత్తూరి కృష్ణం ♦రాజయోగి ప్రభావమా?॥
తేజ మెరిగి తరించుటకు నీ ♦ తెలివి నిత్యము
గోరుమా? ॥దే॥

---

8. తత్త్వము.

రేగుప్తి — ఆట తాళము.

యోగాభ్యాసము చేయరా? ॥ భోగములొక్క ॥
రోగామ్ముతో సున్నేరా? ॥

1 రాగమోహపు జనితమగు నీ ♦ భోగములయం దాశ
విడచి ♦ బాగుపడి సత్యంబుగని హత ♦ యోగివై
జీవించదలచి ॥యో॥

2 పొందుగా షట్కర్మ[illegible]ము ♦ న్మోందు పరిశోధించి
సత్ఫల ♦ మంది వేడుక జెంది నిజమౌ ♦ బిందుమార్గ
మెరుంగ దలచి ॥యో॥

3 ప్రాణవాయువునం దపానము ♦ ప్రాణ గనుగొని
యైక్యపరచి ♦ వేణుదండాగ్రమున గల పర ♦ మాణు
వును గుర్తెరుగ దలచి ॥ యో ॥

4 అష్టవిధ కుంభకము లలవడు ♦ నిష్ఠ సద్గురు కరుణచే
గొని ♦ కష్టపడి సాధించి మదియుం ♦ దిష్టసిద్ధిని బొంద
దలచి ॥యో॥

5 ఈజగతి పొత్తూరి కృష్ణుం ♦ రాజయోగి నుతింప
సాత్త్వక ♦ భోజనం బొనరించి మానస ♦ తేజమెరిగి
తరించ దలచి ॥యో॥

9. తత్త్వము.

అసావేరి—ఆది తాళము.

1 పరమ గురుని కరుణామృతమున నీ ♦ నరజన్మము
తరియించుమురా! ॥ స్థిర మెరింగి సద్గురువరు నెవ్వడు ♦
మరపులేక మదినుంచుమురా ? ॥ప॥

2 ఇద్దరిలో గలదేకమంచు నీ ♦ బుద్ధి నెరిగి యూహింపం
చుమురా! ॥ ముద్దువాడవై మోహములో బడి ♦ పెద్ద
లతో వాదించకురా! ॥ప॥

3 మాటకు తొంబది కోట్లభావములు ♦ నూటి దెలిసి
మాట్లాడుమురా! ॥ వాటమెరుగ కారాటము సల్పిన ♦
చేటు మూడుటే సత్యమురా! ॥ప॥

4 ధరలో లక్ష్మీనారాయణగురు ♦ వరదు మూర్తియిది
జేరోరా! ॥ వరన చిత్రమున కృష్ణరాజ ♦ చరిత
మరపి బోధించెనురా? ॥వ॥

---

10 తత్త్వము.

శంకరాభరణము—ఆట తాళము.

మదియందు చర్చింపుడీ! ॥ మాటలు నేర్చి ॥ వదరు
చుండుట మానుడీ! ॥

1 వదన గహ్వరమునను లోనై ♦ ముదముజెంది చెడుళ్ళ
గాని; ♦ గుదము స్వాధీనంబు జేసి ♦ మదమడంచ దలం
తురా! విరా ॥మది॥

2 భోగములకై స్నాన సంధ్యలు ♦ యాగములు సల్పు
టయె గాని; ♦ రాగరహితంబైన రాజ ♦ యోగ
మరయ దలంతురా! విరా ॥మది॥

3 వేదశాస్త్రములెల్ల జూచి యు ♦ గాథమున మునుగు
టయె గాని; ♦ బాధలను తెలద్రుంచు వాయు ♦ సాధ
నము గన దలతురా! విరా ॥మది॥

4 ధవ్వశములను పిండివంటల ♦ నెప్పుడును గోరుటయె
గాని; ♦ వప్పులాకులు పండ్లు దుంపలు ♦ చప్పిడివి
తిన దలతురా! విరా ॥మది॥

5 బూటకంబులు నేర్చి కలియుగ ♦ నాటకం బాడుటయె
గాని; ♦ మాటిమాటి భారమడంచు సద్గురు ♦ సూటి నెరుగ
దలంతురా! విరా ॥మది॥

6 కష్టపడి కార్యములు జేసి ♦ నష్టమైపోవుటమె గాని; ♦ సృష్టి కృష్ణరాజయోగి ♦ కిష్టముగ మన దలతురా! మిరా ॥మది॥

11 తత్త్వము.

హిందుస్తానితోడి—ఆది తాళము.

హఠమురా! సాధించ నెంచుమురా! ॥ ఘట ముండా గానే ॥హఠ॥

1 కఠినామై నట్టిమాయా ♦ నటనా లమరినకర్మ ♦ ఘటి లా మడగించు సాధు ♦ మతములో జేరుటకై! ॥హ॥

2 తూటూలన్నియు మూంచి ♦ నీటితో శుద్ధిజేసి ♦ మూటి నెదిరించి ముక్తి ♦ బాటా గనిపెట్టుటకై! ॥హ॥

3 మోదాముతో సంసార ♦ ఖేదాము జెంది రోగ ♦ బా ధాలో గూలు దేహ ♦ శోధా గావించుటకై! ॥హ॥

4 అతులితమైన మిథ్యా ♦ వెతలాచే కాలమెల్ల ♦ హత ముగావించు దుష్ట ♦ మతమూ లెడబాపుటకై ॥హ॥

5 ఈజగంబున కృష్ణం ♦ రాజాయోగి సేవించు ♦ భోజా నమొరిగి దివ్య ♦ తేజాము గాంచుటకై! ॥హ॥

---

12 తత్త్వము.

శంకరాభరణము—ఆది తాళము.

1 చిత్తము దెలియని ♦ విత్తవంతులీ ♦ తత్త్వవిచారము జేయరయా!॥ నత్యమెరింగిన ♦ యుత్తములిల జెను ♦ పెత్తనమున బడి చావరయా! ॥చి॥

2 ధనసంపాదన ♦ మునకై వెతగను ♦ తను ఫలితము
గుర్తించరయా! ॥ చెనటులందరీ ♦ పనిలోజొరబడి ♦
దినములు వృధగావింతురయా! ॥చి॥

3 గుభగుభ లాడుచు ♦ వ్యభిచారములను ♦ సభల
యందు చర్చింతురయా! ॥ సభః పుష్పము లీ ♦ విభవ
ములనుకొని ♦ యభిమానము గవజాలరయా ॥చి॥

4 ఘటమున జీవము ♦ గుటగుటలాడిన ♦ నటనలెల్ల
మటు మాయమయా! ॥కుటిలమైన లం♦ పటసంసారం ♦
బటుమీదట యెందేగునయా! ॥చి॥

5 భోజనకల్పిత ♦ భోజనమే! తమ ♦ పూనీజయ మను
కొందురయా! ॥యీ జగతిని యీ ♦ వ్యాజము కృష్ణం♦
రాజయోగి దరి జేరదయా! ॥చి త॥

13 తత్త్వము.

దేవగాంధారి—ఆట తాళము.

1 మతమూల శోధింపుడీ! ॥ మానవులారా ॥ గతియేదో
పరికింపుడీ! ॥ మతములను శోధించి ఘన న ♦ ద్గతిని
బొందుట మరచి మూఢ ♦ మతిని యరిషడ్వర్గమున
బడి ♦ వెతలు జెంది చరించు టేల! ॥మ॥

2 మోసాములను ద్రుంచుడీ! ॥ జగమున మాయా ॥
వేషా భావలు వీడుడీ! ॥ శ్వాస ధర్మము దెలియలేక వి♦
నాశ మొందెద రేల ధరపై ♦ వాసిగాంచిన రాజయో
గము ♦ బాసి గాసిని జెందు టేల! ॥మ॥

3 ముందు మార్గము జూచుడీ! ॥ వేదాంత స ॥ ద్గ్రంథ
ములను గాంచుడీ! ॥ సందియములన్వదలి మానవ ♦
సుందరము గుర్తించు యత్నము ♦ లంది భోగము
లందలే కతి ♦ మందమతులై కుందుటేల! ॥మ॥
4 హీన గుణములు మానుడీ! ॥ భూతములకు ॥ హాని
చేయక బ్రతుకుడీ!॥ పీనుగుల దిన మరిగి ముక్తిని ♦
దానమును తెగవేసి హింసను ♦ మాన జాలక ఘోర
కర్మలు ♦ బూని గతులను జెరుచుటేల! ॥మ॥
5 పూజితమును బొందుడీ! ॥ సృష్టినిబట్టి ॥ భోజానా
మొనరింపుడీ! ॥ యీజగంబున సాధుజన స ♦ మాజ
మున పొత్తూరి కృష్ణం ♦ రాజయోగి ధరించు సద్గురు ♦
తేజ మెరుగని తెలివదేల! ॥మ॥

14 తత్త్వము.

రేగుప్తి—అట తాళము.

1 గాత్రి మర్మం బెరుగవలెనన్నా! ॥ స్థిరమైన మానస ॥
నేత్రమున కది గానబడుునన్నా!॥ గాత్ర మర్మ మెఱుంగ
జాలక ♦ మాత్ర మార్గంబంటు కొని యావ ♦ విత్రలక్షణ
ములకు లోనై ♦ ధాత్రిపై దుఃఖించనేటికి! ॥గా॥
2 కట్టులోబడి కూలబోకన్నా! ॥ పరికించి నీలో ॥ బుట్టు
శాశ్వత ఫలముగనుమన్నా! ॥ దిట్టమగు రోగములచే
బహు ♦ రట్టుగని దుఃఖించి విధిగా ♦ బుట్టి పెరిగి
నశించుచుండెడి ♦ వట్టి విభ్రమ జెందనేటికి! ॥గా॥

3 దుష్టవర్తన బూని చెడదన్నా! ॥ తిరిగి యోగం ॥ శిష్టపడి సాధించి చూడుమన్నా! ॥ అష్టసిద్ధు లొనంగ జాలిన ♦ సృష్టి పరిశీలించ కలవరి ♦ కష్ట భరితంబైన దుర్జన ♦ గోష్ఠిచే చెరలంద నేటికి ॥గా॥

4 పూజ మూర్తికి సుత్తగాదన్నా! ॥ పాత్తూరి కృష్ణం ॥ రాజయోగిడి చెప్పె వినుమన్నా!॥ ధీజయుంబార్జించి సద్గురు తేజమున కర్పింప నేరక ♦ రాజసంబున కోడి కృత్రిమ ♦ భోజనములో జావనేటికి! ॥గా॥

15 తత్త్వము.

మలయమారుతము—ఆది తాళము.

1 తుచ్ఛపు తనువును మెచ్చక సద్గురు ♦ శిక్షబొంది శోధించరయా!॥ పచ్చిబూతులో జొచ్చి బాధగను ♦ పిచ్చియూహ మనకెందుకయా! ॥తు॥

2 భగవంతుని వీక్షించి ముక్తిగన ♦ దగినసాధనం బెరుగరయా!॥ తగులాటమునం దాశజెంది మది ♦ బొగులుచు వెతగన నెందుకయా! ॥తు॥

3 మగవా డన్నిట తగుదునంచు తన ♦ పొగరుజూపి గర్వించునయా!॥ భగవచ్ఛక్తికి యీ మగవాడెంతని ♦ మగువ దలంచుట గానడయా! ॥తు॥

4 మూలాల మెరిగి రాజయోగమున హఠ ♦ కీలకమును గుర్తించరయా!॥ కాలమహిమ దెలియు జాలకిలపై ♦ గాలి కాలి పోనేలనయా! ॥తు॥

5 దుష్ట గుణజాలీ నష్టమెరుంగక ♦ కష్టములోఁబడి యుం
టిరయా! ॥ సృష్టిజూచి శ్రీకృష్ణం రాజుట ♦ స్పష్టపర్చి
బోధించనయా! ॥తు॥

16 తత్త్వము.

కేదారగౌళ—ఆది తాళము.

ఎంత చిత్ర మెంతచిత్రము ॥ మానవులచరిత ॥ మెంత॥
1 ఎంత చిత్ర మెంతమహిమొ ♦ చింతలెల్ల బూనిమాయ ♦
సంతకూట మనుసరించి ♦ భ్రాంతిబొంది చచ్చు
చుంటి ॥ రెం॥
2 మాటలెన్నొ నేర్చి పొట్ట ♦ కూటికి వేషములువేసి ♦
నోటి గుదములాడు దెబ్బ ♦ లాటబెట్టి నవ్వుచుంటి ॥ రెం॥
3 చచ్చు నరుల జూచిరైన ♦ పిచ్చిభ్రాంతి విడువలేక ♦
తుచ్ఛవృత్తి మరిగి దేహ ♦ మిచ్చివేసి పోవుచుంటి॥ రెం॥
4 శక్తిగలిగి తత్త్వశాస్త్ర ♦ సిక్కవమును దెలియలేక ♦
దుఃఖభరితమైన జన్మ ♦ చిక్కబెంచి గూలుచుంటి॥ రెం॥
5 చేరి కృష్ణంరాజయోగి ♦ సారమెరిగి తిరుగలేక ♦ క్రూర
వృత్తి మరిగి పుణ్య ♦ దూరులై నశించుచుంటి ॥ రెంత॥

17 తత్త్వము.

మలయమారుతము—అట తాళము.

1 గాఢతరమౌ మాయలోఁబడి ♦ మూఢమతివై పోకు
రా? ॥ దూడలు యీభూములు నీ ♦ తోడగూడి రావు
రా? ॥ గా॥

2 తనివిదీరని పనులచే నీ ♦ తనువు బోవును చూడరా?॥
యమునికి జూడక మనుటఖిక్కలి ♦ పనికిమాలిన బుద్ధి
రా? ॥ గా॥

3 విధవబుద్ధులు నేర్చి మాయా ♦ పదవి బూనబోకురా?॥
మదముచేతను ముదమునొంది ♦ గుదముచే జచ్చె
వురా? ॥ గా॥

4 మట్టుదెలసెడి గుట్టుకొరకై ♦ పట్టు బట్ట వేమిరా? ॥
చుట్టబెట్టుక రట్టుజెందెడి ♦ కట్టులోబడి పోకురా?॥ గా॥

5 ఈజగతి పొత్తూరి కృష్ణం ♦ రాజయోగిని జూడరా?॥
పూజితంబగు బుద్ధిచే నీ ♦ తేజమును గుర్తించరా?॥గా॥

---

18 తత్త్వము.

అఠాణ—ఆది తాళము.

1 మాయను ద్రుంచు యు ♦ పాయంబున్నది♦న్యాయము
గనరా? లడ్డీకా! ॥ వాయుతత్త్వసా ♦ హాయముచే
నీ ♦ కాయంబరయుర? ధగిడీకా! ॥ మా॥

2 తుచ్ఛమైన యీ ♦ పిచ్చిపనులపై ♦ ముచ్చటేలరా?
లడ్డీకా! ॥చచ్చిపుట్టుటకు ♦ దీక్షబూని పెను ♦ శిక్ష
బొందకుర? ధగిడీకా! ॥మా॥

3 జీవకోటిలో ♦ దేవుడు గలడను ♦ భావ మెరుగరా?
లడ్డీకా!॥ కావరమున పెడ ♦ త్రోవను బడి చెడు ♦
చావు జూడకుర? ధగిడీకా! ॥మా॥

4 దేహి నిత్యుడీ ♦ దేహమనిత్యము ♦ మోహ మేలరా?
లడ్డీకా!॥ ద్రోహయుతంబగు ♦ నాహారము దివ ♦
సాహసించకుర? ధగిడీకా!॥ మా॥

5 ఇట్టియిల శ్రీ ♦ కృష్ణంరాజిటు ♦ స్పష్ట పర్చెరా! లబ్ధిలోకా!॥ కష్టమూని యీ ♦ సృష్టిగాంచి నీ ♦ నష్టమొరుంగర! ధగిడీకా! ॥మాయ॥

19 తత్త్వము.

హిందూస్తానీ ఫిల్—ఆది తాళము.

1 లోకమంతా మాయరా? మా ♦ లోకమున బడిపోకు రా!॥ ఏక భావము త్రెంచి తుద కే ♦ కాకివై చెడిపోకురా?॥ లో॥

2 త్రెంచివేయర యీషణత్రియ ♦ సంచితాగమ మేల రా!॥ పంచభూతము లాత్మగతమగు ♦ టెంచి ముక్తిని జూడరా? ॥లో॥

3 నేలపై గలముచ్చటంతయు ♦ ప్రాలుమాలిన భ్రాంతి రా?॥ వేలు కోట్లార్జించి యుంచిన ♦ మేలు లేశము లేదురా!॥ లో॥

4 నిద్రలోపల భద్రమెరిగే ♦ ముద్ర నేమర బోకురా!॥ క్షుద్ర విద్యలు నేర్చి యీ దా ♦ రిద్ర్యమున కెరగాకు రా!॥ లో॥

5 ఈజగతి పోతురాజ కృష్ణం ♦ రాజయోగిటు జెప్పెరా!॥ బీజ రక్షణ జేసి మానస ♦ తేజమును గుర్తించ రా!॥ లో॥

20 తత్త్వము.

నాదనామక్రియ—ఆది తాళము.

మాయమై పోతుందయా? ॥ యీదేహము ॥ మా॥
1 మాయమై పోతుంది ♦ కాయమా మిక్కిలి; ♦ హేయ
మైనట్టి యీ ♦ మాయములో జిక్కి ॥ మా॥
2 పుట్టుట దుఃఖము గిట్టుట దుఃఖము; ♦ కట్టులో బడి
జన్మ ♦ గుట్టు దెలియ లేక॥ మా॥
3 పెరుగు పాలు బోసి ♦ మెరుగు బెట్టినగాని; ♦ మరణ
మైన మీద ♦ టరనిమిష ముండదిక॥ మా॥
4 ఆలు పిల్లలవల్ల ♦ చాలాదుఃఖము జెంది; ♦ వీలుదప్పి
జన్మ ♦ మూల మేమియు లేక॥ మా॥
5 కృష్ణంరాజయోగి ♦ కిష్టమా పనిమాని ♦ దుష్టవృత్తు
లు జేసి కష్టించి కష్టించి॥ మా॥

21. తత్త్వము

కాంభోజి—ఆది తాళము.

తప్పదయ్యా! ♦ దుఃఖము ॥ చచ్చేవరకు! ॥తప్ప॥
1 తప్పులో బడి సర్వ ♦ తిప్పలు బొంది యె ♦ ల్లప్పుడు
జీవుల ♦ నొప్పించు వారికి ॥త॥
2 హంస తత్త్వము మీరి ♦ హింసాన మదిగోరి ♦ మాం
సము దిను మూఢ ♦ సంసార జనులకు ॥త॥
3 ధరపై నిదానించి ♦ గురుభావమును గాంచి ♦ మురి
పెము గనలేని ♦ పరమ వాదస్థులకు ॥త॥

4 కృష్ణంరాజయోగి ♦ శిష్టమా సాధుస ♦ ద్గోష్ఠి కోరువ
లేని ♦ దుష్ట మానవులకు ॥ఈ॥

22 తత్త్వము.

కేదారి — ఆది తాళము.

1 మాయ సంచార, చిత్తమా? ॥ కాయావిచారము ॥
చేయవే! చేయవే! చేయవే! ॥మాయ॥

2 కాంతా వందామము గోరి ♦ చింతా జేయుచు మాయ ♦
సంతా లోపల దూర్చి॥ చావకే! చావకే! చావకే!
॥మాయ॥

3 ఆధారమును బట్టి ♦ శోభా జేయాక మొండి ♦ వాదా
ము నోటజెట్టి॥ వాగకే! వాగకే! వాగకే! ॥మాయ॥

4 చంద్ర సూర్యుల తోడ ♦ నింద్రియంబుల బ్రహ్మ ♦
రంధ్రమం దంట గట్టి॥ చూడవే! చూడవే! చూడవే!
॥మాయ॥

దుష్ట బుద్ధులు మాని ♦ కృష్ణంరాజొప్ప కొన్న ♦
శ్రేష్ఠయోగమునందు॥ చేరవే! చేరవే! చేరవే!
॥మాయ॥

23 తత్త్వము.

నాటకురంజి — అట తాళము.

1 అందమును జూచి ముద ♦ మందకే! డెందమా!॥
ముందుగతి జూడకా ♦ నందమును జెందాబోకే!॥ అం॥

2 ఇల్లు వళ్లు జూచి చాల ♦ త్రుళ్లిపడు చుంటివేమె!
ఉల్లా వారలంతాముసు ♦ వల్లాకాదు జేర్లాలెద! ॥అం॥

3 బంధూ జాలముం బోవని ♦ బిందూ లాభముండే నెను!
క్రింద బడి చచ్చునప్పు ♦ డందారిని వీడాలెద!॥ ॥అం॥
4 లోకాముల నమ్మకొని ♦ ప్రాకులాడు చుంటి నెను!
యేకా బాట బట్టి పోవు ♦ లోకాలను జూడారద! ॥అం॥
5 కృష్ణంరాజ యోగి మది ♦ కిష్టా మొనరించా నెను!
దుష్టానరు లెల్లబడు ♦ కష్టాములు గాంచారద! ॥అం॥

24 తత్త్వము.

శివగాంధారి—అట తాళము.

1 మానవాకృతి దెలియుడీ! ॥ సృష్టినిబట్టి ॥ ప్రాణా
యామము జేయుడీ?॥ హీనకర్మలు జేసి మీ ఘం ♦ జ్ఞా
నమును జెడగొట్టి తీరని ♦ హాని జెంది హరించు టేల
ని ♦ దానవోలిగి చరించ నిజమా! ॥మా॥
2 న్యాయ భావము జూడుడీ! ॥ భూతములచే ॥ కాయామము
శోధించుడీ॥ హేయమైన పదార్థముల నా ♦ దాయపర్చి
నిరంతరం బతి ♦ మాయగా దిని చావనేటికి ♦ హాయి
గాంచి చరించ నిజమా! ॥మా॥
3 రాజా యోగము నంటుడీ! ॥ మీలోగల్గు ॥ తేజము
గుర్తించుడీ ! ॥ ఈజగతి పాత్రాని కృష్ణం ♦ రాజ
యోగి ముదంబుచే గురు ♦ పూజ జేసి ధరించు
సాత్త్విక ♦ భోజనము గుర్తించి నిజమా! ॥మా॥

25 తత్త్వము.

మలయమారుతము—అట తాళము.

1 జీవమా? మదియందు సద్గురు ♦ భావ మెరుగావే! ॥
పదసేవ జేయావే!! నీ ♦ కావరముచే మాయామై
చను తీవిజూపాకే ! ♦ చెడు తావు బట్టాకే ! యో॥ జీ॥

2 శ్వాస ధర్మమెరుంగ కుండుట ♦ మోసమనుకో
వే ! ॥ బహుదోషమగు చావే!! నీ ♦ నాశనము గని
పెట్ట నేరక ♦ గాసిజెందాకే ! అది ♦ యాసలెందూకే !
యో॥ జీ॥

3 పొత్తూరి కృష్ణంరాజయోగిని ♦ హత్తి చూడావే! ॥
స్థిరచిత్తమూనావే !! నీ ♦ పెత్తనముచే పొంగి పాడు మ ♦
హత్తుజూపాకే! తను ♦ శక్తి మాపాకే! యో॥ జీవమా॥

గద్య

ఇది శ్రీ లక్ష్మీనారాయణ యోగీశ్వర గురు కరుణా
కటాక్ష నిరీక్షణ సంలబ్ధ హఠయోగ సామ్రా
ధురంధరాపస్తంబ సూత్రి వసిష్ఠస గోత్రి పవి
త్ర క్షత్రియ వంశోద్భవాయుర్వేద సుధానిధి
పొత్తూరి కృష్ణంరాజయోగి ప్రణీతంబైన
తత్త్వలక్ష్యార్ణవము నందు
యోద్దేశము.

శ్రీ మ దన్మద్గురు పరబ్రహ్మార్పణ మస్తు.

స్త్రీ ధర్మాధర్మములు.

ఆనందభైరవి—ఆది తాళము.

1 పతి కతి హితమా ♦ మతిగలదై న ♦ ద్గతి నెరికినదే! సంసారీ ॥ మతి బోయిన గతి సతతము క్షితిస్త్రై ♦ నెత జెందునదే! ♦ వ్యభిచారీ॥ ప॥ 2 చిత్తమంత దన ♦ యుత్తవారిపై ♦ హత్తి యుంచునదే! సంసారీ॥ పెత్తనదారై ♦ యుత్త మామలను ♦ మొత్తియేడ్పునదె! వ్యభిచారీ॥ ప॥ 3 భగవంతుని గన ♦ దగు నియమములతో ♦ జగ మెరుంగునదె! సంసారీ ॥ తెగదిని మదమున ♦ సొగసులం జేయుచు ♦ వగలు జూపునదె! వ్యభిచారీ॥ ప॥ 4 పర పురుషుల గని ♦ పరువెరింగి కను ♦ మరిగి తిరుగునదె! సంసారీ॥ మురిపెముతో దన ♦ చరితంబితరుల ♦ కెరిగించునదే! వ్యభిచారీ॥ ప॥ 5 సకల ధర్మముల ♦ నికరమెరిగి పర ♦ సుఖము గోరినదె! సంసారీ॥ వికటసుఖముకై ♦ పకపక మనిపం ♦ డ్లికిలించునదే! వ్యభిచారీ॥ ప॥ 6 పర పతులకు విహా ♦ పర సౌఖ్యంబుల ♦ గురి జూపినదే! సంసారీ॥ ఇరుగు పొరుగులను ♦ జొరబడి తిట్టెడి ♦ వరుస నెరిగినదె! వ్యభిచారీ॥ ప॥ 7 పెద్దల సంగతి ముద్దుతోడ మది ♦ కద్దుకొన్నదే! సంసారీ॥ గద్దరిబుద్ధిని ♦ హద్దుదప్పి చెడు ♦ విద్యగోరునదె! వ్యభిచారీ॥ ప॥ 8 కృష్ణరాజున ♦ శిష్టమైన యీ ♦ సృష్టెరింగినదె! సంసారీ॥ భ్రష్ట తిండికై కష్టమోర్చి గతి ♦ నష్టపెట్టునదె! వ్యభిచారీ ॥ ప॥

ఓమ్.

పశుసంరక్షణ
మహాకష్ట సీసదశకము.

సీ॥ శ్రీ పరాత్పరునిచే ♦ సిద్ధమై తినుటకు
ఫల కందమూలముల్ ♦ గలిగి యుండ
నెచ్చోటఁ జూచిన ♦ స్వచ్ఛమై త్రావంగ
ముదమొసంగెడు మంచి ♦ యుదక ముండఁ
బ్రాణంబుతో నున్న ♦ ప్రతి జీవియును బీల్చ
వసుధ సంపూర్ణమౌ ♦ వాయువుండ
జనుల కేయుపకార ♦ మును జేయకను సదా
యాకు తీగలు గడ్డి ♦ వీకి తినుచుఁ
గీ॥ బెరిగి యిష్టాను సారంబుఁ ♦ దిరుగనీక
పట్టి కట్టుచుఁ గొట్టుచు ♦ ఫలిత మనుచుఁ
బశువులను జేర్చి యధ్యాన ♦ పడెడు నరులు
ముదముఁ గనఁ జాలరీ సృష్టి ♦ మూలమెరిఁగి॥ ౧

సీ॥ లేగ దూడలు సదా ♦ త్రాగు చుండెడి పాలు
తమ యబ్బ సొమ్ముగాఁ ♦ దలఁచి వాని
నోరు గొట్టియుఁ జాలఁ ♦ గ్రూరంబుగాఁబిండి
కాచి పసందుగాఁ ♦ గరడు గట్టఁ
జూచి చల్లని నీరు ♦ బోసి మజ్జిగఁ జేసి
వెన్నఁ దీసియు నేయిఁ ♦ బన్న పరచి

మొండి దేహార్థమై ♦ మోహాంబుతో గ్రుంగి
పాపంబు లేదని ♦ పలుకు చుండి
గీ॥ దారుణంబని మదియందుఁ ♦ దలఁచ లేక
పోషణముఁ జేయుటే మహా ♦ పుణ్య మనుచుఁ
బశువులను జేర్చి యధ్యాన ♦ పడెదు నరులా
ముదముఁ గనఁ జాలరీ సృష్టి ♦ మూరాల మెరిఁగి॥ ౨

సీ॥ పుట్టినప్పటినుండి ♦ కట్టి పెట్టెడు బాధ
మదియందుఁ గనిపెట్టి ♦ మాన్ప లేక
యలవాటుచేఁ బశు ♦ కుల మెల్లఁ బడు బాధ
మదియందుఁ గనిపెట్టి ♦ మాన్ప లేక
ఫలితము ల్పొందఁగ ♦ బాపాత్ము లిడు బాధ
మదియందుఁ గనిపెట్టి ♦ మాన్ప లేక
నరుల నేకులు భుక్తి ♦ కొరకుఁ జేసెడు బాధ
మదియందుఁ గనిపెట్టి ♦ మాన్ప లేక
గీ॥ అధికతర పుణ్యకార్య మం ♦ చనుసరించి
మానవాలిక యితరుల ♦ మానసిక
పశువులను జేర్చి యధ్యాన ♦ పడెదు నరులు
ముదముఁ గనఁ జాలరీ సృష్టి ♦ మూరాల మెరిఁగి॥ 3

సీ॥ ఆడువానిని లేగ ♦ దూడలతోఁ గూడఁ
బాలకై యింటనే ♦ పాడుఁ జేసి
మగవాని నొప్పగా ♦ లెగ బాడి పొలములోఁ
బడవేసి యీడ్చుచుఁ ♦ బాడుఁ జేసి
పనిఁ జేయు వానినిఁ ♦ గనిపెట్టి భూమిపైఁ
బండనియ్యక సదా ♦ పాడుఁ జేసి

యిష్ట ప్రాకారంబు ♦ గష్టమౌ పనిలోనఁ
జాతవానినిఁ బెట్టి ♦ పాడుఁజేసి
గీ॥ బాగుగా నున్నయన్నాళ్లు ♦ బాధఁబెట్టి
కండఁ దినివేసి కటికీలఁ ♦ గడకుఁ దోలఁ
బశువులను జేర్చి యుధ్యాస ♦ పడెదు నరులు
ముదముఁ గనఁ జాలరీ సృష్టి ♦ మూాల మెరిఁగి॥ ౪
సీ॥ చంటి బిడ్డల రీతి ♦ నింటిలోఁ బోషించి
సొమ్ముకై యితరుల ♦ కమ్మివేయుఁ
దిండి చక్కఁగఁ బెట్టి ♦ కండ బాగుగఁ బెంచి
సొమ్ముకై యుగరుల ♦ కమ్మివేయుఁ
బాప పుణ్యము లేక ♦ పని చేయ నూహించి
సొమ్ముకై యితరుల ♦ కమ్మివేయుఁ
జచ్చు వానిని సహా ♦ సంతలన్నియుఁ ద్రిప్పి
సొమ్ముకై యితరుల ♦ కమ్మివేయు
గీ॥ ఘోర దుర్మార్గ వృత్తులం ♦ దారి తేరి
కొంచెమైనను దయ లేక ♦ కొంకులేక
పశువులను జేర్చి యుధ్యాస ♦ పడెదు నరులు
ముదముఁ గనఁ జాలరీ సృష్టి ♦ మూాల మెరిఁగి॥ ౫
సీ॥ గడ్డివేయక కొన్ని ♦ ముడ్డెండి చచ్చును
పట్టి కొట్టినఁ గొన్ని ♦ పారి చచ్చు
నీరుఁ బెట్టక కొన్ని ♦ నీలిగి చచ్చును
పుచ్చుముల్ దెగి కొన్ని ♦ పుచ్చి చచ్చు
వ్యవసాయమునఁ గొన్ని ♦ జవ లేక చచ్చును
పాలు బిండినఁ గొన్ని ♦ తూలి చచ్చు

బిడ్డకై మరి కొన్ని ♦ దొంగచే చచ్చును
దొడ్డియుండే కొన్ని ♦ దొర్లి చచ్చుఁ

గీ॥ గాన నిటువంటి దోషముల్ ♦ గట్టు కొనుచు
పాడి గలుగుట మిక్కిలి ♦ ఫలిత మనుచుఁ
బశువులను జేర్చి యాధ్యాన ♦ పడెదు నరులు
ముదముఁ గనఁ జాలరీ సృష్టి ♦ మూల మెరిగి॥ ౬

సీ॥ కూటికి లేనట్టి ♦ కూలివాఁడును గూడఁ
బెక్కు రీతులఁ గష్ట ♦ పెట్టుచుండు
బలము లేశము లేని ♦ కుల హీనుఁడును గూడఁ
బెక్కు రీతులఁ గష్ట ♦ పెట్టుచుండు
కాటికై కాళ్లాపు ♦ కష్టాత్ముడును గూడఁ
బెక్కు రీతులఁ ♦ గష్ట పెట్టుచుండు
క్షితిని దుష్కర్ముఁడౌ ♦ ప్రతిమానవుఁడు గూడఁ
బెక్కు రీతులఁ గష్ట ♦ పెట్టు చుండు

గీ॥ నట్టి దుర్వృత్తిపైఁ జాల ♦ దృష్టిఁ బెట్టి
కరుణఁ బోఁ ద్రుంచి మనమునఁ ♦ గఠిన మూని
పశువులను జేర్చి యాధ్యాన ♦ పడెదు నరులుఁ
ముదముఁ గనఁ జాలరీ సృష్టి ♦ మూల మెరిఁగి॥ ౭

సీ॥ ఉలవలాదిగ మంచి ♦ తెలగపిండిని బెట్టు
సంరక్షణము గోవు ♦ చంటి కొరకె
పచ్చ గడ్డిని దెచ్చి ♦ పదిలంబుగా వేయు
సంరక్షణము గోవు ♦ చంటి కొరకె
యితర చోటిని బాపి ♦ యింటి యందే గట్టు
సంరక్షణము గోవు ♦ చంటి కొరకె

ముసలివాండ్రను గూడ ♦ ముద్దుగా మేపెడి
సంరక్షణము గోవు ♦ చంటి కొరకె
గీ॥ చన్ను మొదిన దయ గుండు ♦ సన్న జుట్టు
హీనపేర్మిన సహజంబుఁ ♦ గాన రాక
పశువులను జేర్చి యధ్యాస ♦ పడెదు నరులు
ముదము గనఁ జాలరీ సృష్టి ♦ మూల మెరిఁగి॥ ౪
సీ॥ సంసారమును వీడు ♦ సన్యాసి యైనను
పాలఁ జూచిన సదా ♦ గ్రోల నెంచు
మంత్రముల్ జపియించు ♦ మహనీయుఁ డైనను
పాలఁ జూచిన సదా ♦ గ్రోల నెంచు
పలు శాస్త్రములు నేర్చు ♦ పండితుం డైనను
పాలఁ జూచిన సదా ♦ గ్రోల నెంచు
పతి ధర్మనిరతుఁడౌ ♦ క్షితికాంతుఁ డైనను
పాలఁ జూచిన సదా ♦ గ్రోల నెంచు
గీ॥ దురిత చరితంబుఁ గనక సం ♦ భరితు లగుచు
ముక్తి భుక్తికి శక్తికి ♦ మూల మనుచుఁ
బశువులను జేర్చి యధ్యాన ♦ పడెదు నరులు
ముదముఁ గనఁ జాలరీ సృష్టి ♦ మూల మెరిఁగి॥ ౫
సీ॥ భరత ఖండమునందుఁ ♦ బరగు గోదావరీ
పుణ్య నదీతీర ♦ భూమియందు
తొనగువానీలంక ♦ యను నట్టి శ్రీ పోల
వర గ్రామమున్న యోగ ♦ వశముచేతఁ
బశుబాధలను జూచి ♦ పది సీసముల నిట్లుఁ
జేసి కృష్ణంరాజు ♦ వ్రాసినట్టి

న్యాయభావముఁ గాంచి • పోయిఁ జెందెదు స్థూల
దేహాభావయోగంబుఁ • దెలియఁజేయు

గీ॥ శ్రీమహా రాజయోగంబుఁ • జెల్లనీక
మాయ కార్యంబు లవనిపై • మానలేక
పశువులను జేర్చి యధ్యాస • పడెదు నరులు
ముదముఁ గనఁ జాలరీ సృష్టి • మూల మెఱిఁగి॥ ౧౦